## ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే
# 'రోల్ మోడల్'గా తీర్చిదిద్దుతాం
### రోజుకు రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందే



కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిశానిర్దేశం
మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనిత బాధ్యతలు స్వీకరణ
11


# నినాదం
నిఖార్సైన జర్నలిజం

సోమవారం 23 ఫిబ్రవరి 2026 | సంపుటి: 22 | సంచిక: 148 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## తెలంగాణ రాజకీయాల్లో...
# క్యాతనపల్లి మంటలు

### ప్రజాస్వామ్యం అపహాస్యం... సీక్రెట్ బ్యాలెట్ విలువేది
### మంత్రి, ఎంపీ ఎదుటనే అసభ్య ప్రవర్తన... మహిళా ప్రజా ప్రతినిధుల ఆరోపణ నిజమేనా..?
## సీసీ కెమెరా రికార్డింగ్ ఉందా .. లేదా.?.. ఎలక్షన్ కమిషన్ మౌనమెందుకు..?

**ఓ చిన్న మున్సిపాలిటీ.. మామూలుగా అయితే ప్రశాంతంగా చైర్మన్ , వైస్ చైర్మన్ ఎంపిక అయ్యేదే.. కానీ మంత్రిగారి అహం దెబ్బతిన్నదో., స్థానిక నాయకుల మనోభావాలకు గాయమైందో కానీ.., అదే చిన్న మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో 'మంటలు' రేపుతున్నది. చైర్మన్ ఎన్నిక సమయంలో లాఠీఛార్జ్ జరగడం, ఒక కానిస్టేబుల్ తల పగలడం, ఒకరిద్దరు పార్టీల కార్యకర్తలకు గాయాలవ్వడం లాంటి తీవ్ర సంఘటనలు చోటు చేసుకున్నాయి. దీనికి బాధ్యునిగా ఓ పార్టీ అగ్ర నాయకున్ని జైలు పాలు చేశారు. ఇప్పుడు ఈ మునిసిపాలిటీ వ్యవహారం అంతా రాష్ట్ర వ్యవహారంగా మారింది.రెండు పార్టీలకు పరువు సమస్యగా మారింది. చిలికి చిలికి ఇది ఎలా మారుతుందో గానీ..., ఈ మంటలు రేపుతున్న 'క్యాతనపల్లి' మునిసిపాలిటీలో..., ఎన్నికల ముందు , ఎన్నికల తర్వాత అసలు ఏం జరిగిందో నినాదం పాఠకుల కోసం ఈ స్పెషల్ స్టోరీ.**

- (దుస్స శివప్రసాద్ స్టేట్ బ్యూరో, నినాదం)



తెలంగాణలో అన్ని మున్సిపాలిటీలవలెనే మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగాయి.ఈనెల 11న ఎన్నికలు జరగగా 13న ఫలితాలు వచ్చాయి. కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రధానంగా పోటీ పడగా, బిఆర్ఎస్ సీపీఐ కలిసి పోటీ చేశాయి. క్యాతనపల్లిలో 22 కౌన్సిల్ స్థానాలు ఉండగా, బిఆర్ఎస్, సిపిఐ కూటమి 14 స్థానాలు గెలిచింది.కాంగ్రెస్ కేవలం ఏడు స్థానాలకు పరిమితమైంది. ఒకరు ఇండిపెండెంట్ గా గెలిచారు. అయితే రాష్ట్రమంతా కాంగ్రెస్, సిపిఐ పొత్తు ఉండగా.., ఇక్కడ మాత్రం సిపిఐ బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకున్నది. దీనికి స్థానిక కాంగ్రెస్ నాయకులే కారణమని స్పష్టంగా తెలుస్తున్నది.పొత్తు చర్చల్లో తమని అవమానించినందుకే తాము బిఆర్ఎస్ తో కలిసి పోటీ చేస్తున్నామంటూ సిపిఐ అగ్ర నేతలు ప్రకటించారు. ఆ తర్వాత మూడు పార్టీల నాయకులు ప్రెస్టేజ్ ఇష్యూ గా తీసుకొని పోటీపడి ...మిగతా 2లో



## భూసేకరణ పేరుతో
# ప్రాజెక్టుల పనులు ఆపొద్దు
### పరిహారం గ్రీన్ ఛానల్‌లో నిధులు మంజూరీ చేస్తం

- జూన్ 2లోపు భూసేకరణకు రూ.600 కోట్లు మంజూరీ చేస్త
- నెల లోపు దేవాదుల పంపు లిఫ్టులన్నీ పూర్తి చేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ములుగు (నినాదం):** రాష్ట్రంలోని ప్రాజెక్టుల పనులను భూసేకరణ పేరుతో ఆలస్యం చేయవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలం తుపాకులగూడెం సమక్క సాగర్ ప్రాజెక్ట్ వద్దకు ...మిగతా 2లో

## మావో శకం ముగిసినట్లేనా?
### లొంగిపోయిన మరో ఇద్దరు అగ్రనేతలు



- బడే చొక్కరావు మినహా అగ్రనేతలంతా జనంలోకి
- దేవ్‌జీ..మల్లా రాజిరెడ్డిల లొంగుబాటు
- కొనసాగిన నాలుగు దశాబ్దాల సాయుధ పోరాటం
- ఆపరేషన్ కగార్ గడువులోపే టార్గెట్ కంప్లీట్

7



## మూసీ సుందరీకరణ కాదు..
# రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ దోపిడీ
### ముఖ్యమంత్రి వేసే ప్రతి అడుగు వెనుకా భూముల కబ్జాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారమే

- పేదల ఇండ్లు కూల్చి.. మెగా కృష్ణారెడ్డికి భూములు కట్టబెట్టే కుట్ర ఇది
- ఏ చట్టం ప్రకారం ఇండ్లు ఖాళీ చేయమని నోటీసులు ఇస్తున్నారు?
- మధు పార్క్ అపార్ట్‌మెంట్ నోటీసులు వెనక్కి తీసుకోవాలి: హరీశ్‌రావు

3

## అగ్రకుల కక్ష..
# పసికందుకు శిక్ష
### దర్శనం పేరుతో దోపిడి.. ప్రశ్నించినందుకు దాడి

- అడ్డొచ్చిన భార్యను తన్ని..ఒళ్లోని కన్నబిడ్డ ప్రాణం తీసిన వైనం
- బాధితులకు న్యాయం చేయాలని ప్రజాసంఘాల డిమాండ్
- ఎట్టకేలకు నిందితులపై కేసు..?



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం):** నాగర్‌కర్నూల్ జిల్లాలో కుల అహం కారం ఓ పసికందును బలితీసుకుంది. జాతరలో దర్శనానికి పైసలెందుకని ప్రశ్నించిన అల్పకుల దంపతులపై అగ్రకుల ఆటవికులు విరుచుకు పడ్డారు.అడ్డొచ్చిన తల్లిని కడుపుపై తన్ని రెండేళ్ల చిన్నారిని చిదిమేసారు.వెరసీ స్థానిక పోలీసులు సైతం బాధితులపైనే కేసు నమోదుచేసి వారి పాపం వారు మూటగట్టుకున్నారు.పలు పార్టీలు, ప్రజాసంఘాల నేతలు అక్కడకు చేరుకుని నిలదీయటంతో ...మిగతా 2లో



## రామచందర్ రావు
# అరెస్ట్
### కిషన్ రెడ్డి ఆగ్రహం
### బాన్సువాడ, కామారెడ్డిలకు వెళ్లేందుకు ప్రయత్నించిన రామచందర్ రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావును పోలీసులు అరెస్టు చేశారు. కామారెడ్డి, బాన్సువాడలకు వెళ్లేందుకు ఆయన ప్రయత్నించడంతో తార్నాకలోని ...మిగతా 2లో

## ఏఐ సదస్సులో
# కాంగ్రెస్ నగ్న రాజకీయాలు
### కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ ప్రధాని మోదీ

- కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతికంగా దివాలా తీసిందని విమర్శ
- విదేశీ అతిథుల ముందు దేశం పరువు తీశారని ఫైర్



ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో జరిగిన 'ఇండియా–ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. – **న్యూఢిల్లీ (నినాదం)**

5

### ప్రపంచ దేశాలను ఆకర్షించిన ఏఐ సమ్మిట్
మన టెక్నాలజీ చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయాయి
131వ 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ



మళ్లీ ఆసుపత్రిలో చేరిన
## శరద్ పవార్
వారం రోజుల క్రితమే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్
2

## దేశంలోనే వేగవంతమైన మెట్రో



దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో సేవలు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ప్రారంభమయ్యాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఈ సర్వీసులను లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు.

**- మీరట్, ఫిబ్రవరి 21 (నినాదం)**
2



## ఉగ్రదాడికి ప్లాన్
### భగ్నం చేసిన పోలీసులు
### ఎనిమిది మంది అరెస్ట్

**చెన్నై, ఫిబ్రవరి 21 (నినాదం)** దేశంలో భారీ ఉగ్రదాడులకు ప్లాన్ చేస్తున్న ముఠాను ఢిల్లీ పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం ఎనిమిది మంది పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారికి పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్(ఐఎస్ఐ), బంగ్లాదేశ్‌కు చెందిన తీవ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. తదుపరి దర్యాప్తు కోసం వారిని ఢిల్లీకి తరలిస్తున్నారు. ఇటీవల ఢిల్లీ మెట్రో సహా దేశ రాజధానిలో పలు ప్రాంతాల్లో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టర్లు అంతికించారు. ఆ పోస్టర్లలో కశ్మీర్‌కు సంబంధించిన ఉద్రిక్త అంశాలు ఉండటంతో ...మిగతా 2లో

# ఏపీలో భారత్‌నెట్ విస్తరణ
### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక ఒప్పందం

- ప్రాజెక్టు అమలుకు రూ. 2,432 కోట్లు విడుదల చేయనున్న కేంద్రం
- సుమారు 5 లక్షల గ్రామీణ గృహాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్లు
- రాష్ట్రవ్యాప్తంగా 13,426 గ్రామ పంచాయతీల్లో ప్రాజెక్టు అమలు
- ఏపీ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పనులు

5



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలను విస్తరించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక ముందడుగు వేశాయి. అమెండెడ్ భారత్‌నెట్ ప్రాజెక్ట్ ను రాష్ట్రంలో సమర్థంగా అమలు చేసేందుకు ఇరు ప్రభుత్వాల మధ్య ఒక ముఖ్యమైన సహకార ఒప్పందం కుదిరింది.

**- అమరావతి, ఫిబ్రవరి 21 (నినాదం)**

## సీఐడీ మాజీ చీఫ్
# సస్పెన్షన్ పొడిగింపు
ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం
5



## కపట ప్రేమతో నీతులు
జగన్‌కు లోకేశ్ ఘాటు కౌంటర్..
మీది కపట ప్రేమ అంటూ ఫైర్



5

# తెలంగాణ రాజకీయాల్లో క్యాతనపల్లి 'మంటలు'

**మొదటి పేజీ తరువాయి**

ప్రచారం చేశారు.
పోటీపడి డబ్బులూ పంచారు. కానీ ప్రజలు ఎలాంటి అయోమయానికి గురి కాకుండా స్పష్టమైన తీర్పునిచ్చారు. 15 స్థానాల్లో పోటీ చేసిన బిఆర్ఎస్ కు 10, ఏడు స్థానాల్లో పోటీ చేసిన సిపిఐ కి 4 స్థానాలు వచ్చాయి. 22 కు 22 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ కు ఏడు స్థానాలు మాత్రమే దక్కాయి. అయితే ముందు నుండే చైర్మన్ మేమంటే మేమే అంటూ కాంగ్రెస్ లో పోటీ నెలకొనగా, మూడు రోజుల ముందే బిఆర్ఎస్, సిపిఐ కూటమి తమ చైర్మన్ అభ్యర్థిని ప్రకటించేసి మరీ ప్రచారం సాగించారు. బిఆర్ఎస్, సీపీఐ కలిసి పోటీ చేయడం, కాంగ్రెస్ స్థానిక నాయకుల వ్యవహార శైలి వల్ల ప్రజలు కూడా ఆ కూటమి వైపు మొగ్గు చూపారని స్పష్టమైంది.

**ఖంగు తిన్న మంత్రి**

అసలే ఉప్పు నిప్పుగా ఉన్న కార్మిక శాఖా మంత్రి వివేక్, బిఆర్ఎస్ కీలక నాయకుడు మాజీ ఎంపీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ల మధ్య పోరుగా భావించిన ఈ మున్సిపాలిటీలో తమకు తక్కువ సీటు రావడంతో మంత్రి ఖంగుతిన్నారు. ఎలాగైనా క్యాతనపల్లి ని కైవసం చేసుకోవాలంటూ నాయకులు ఆ రోజు నుండే సిపిఐ వారితో మైండ్ గేమ్ ఆడారు.అయితే ఇది గమనించిన బాల్క సుమన్ కూటమికి చెందిన 14 మందితో క్యాంపుకు వెళ్లిపోయారు. అయినప్పటికీ క్యాంపు పై కూడా దాడి చేసి కౌన్సిలర్లని ఎత్తుకుపోవడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించారని సిపిఐ,బిఆర్ఎస్ ఆరోపించింది.అందుకు తగిన ఆధారాలు కూడా ఉన్నాయని ప్రకటించింది.అయితే సిపిఐ కౌన్సిలర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ కు సపోర్ట్ చేయబోమంటూ భీష్మించుకు కూర్చోగా, బిఆర్ఎస్ నుంచి లాగేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించారు.ఒక దశలో క్యాంపు లో ఉన్న మహిళా కౌన్సిలర్ కుమారుడితో ఓ నాయకుని కుమారుడు బేరాలాడిన ఆడియో సైతం బయటికి వచ్చింది.





## నేడు ఆదిలాబాద్‌కు కేటీఆర్

అదిలాబాద్ జైల్లో ఉన్న బిఆర్ఎస్ యువ నేత బాల్క సుమన్ ను కలవడానికి కేటీఆర్ సోమవారం ఆదిలాబాద్ వెళ్తున్నారు. శుక్రవారం బిఆర్ఎస్ అగ్రనేత హరీష్ రావు అదిలాబాద్ వెళ్లి సుమన్ ను కలిశారు. అరెస్ట్ కు దారి తీసిన పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు రేవంత్ రెడ్డి చెప్పినట్లు నడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి వివేక్ దౌర్జన్యాన్ని సహించబోమన్నారు. కాగా క్యాతనపల్లి లోని 11వ వార్డు కౌన్సిలర్ బొమ్మ భూమా గౌడ్ ఇంటిపై సింగరేణి అధికారులు చేసిన దాడి కి సంబంధించి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధులతో పాటు పలువురు ప్రముఖులు భూమా గౌడ్ ఇంటిని సందర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. కాగా ఈ సంఘటన ఇప్పటికే రాష్ట్ర స్థాయి ఇష్యూగా చోటు చేసుకోగా మరింత రాజుకునే పరిస్థితులు కనబడుతున్నాయి.

దీంతోపాటు కౌన్సిల్ ఎన్నిక జరగకుండా ఆపితే కౌన్సిలర్లు బయటికి వచ్చిన తర్వాత భయపెట్టో, బెదిరించో మన వైపు తిప్పుకోవచ్చు అనే ఆలోచనతో వాయిదా దిశగా కుట్రచేసినట్లు ఆరోపణ వచ్చాయి. జరిగిన సంఘటనలు కూడా ఈ ఆరోపణలకు బలం చేకూర్చాయి.

**16న ఏం జరిగింది**

కౌన్సిలర్లు 16న క్యాతనపల్లి మున్సిపాలిటీకి చేరుకొని ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. 13న మధ్యాహ్నం ఫలితాలు వచ్చినప్పటి నుండే కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రయత్నాలను, ప్రలోభాలను గమనించిన బిఆర్ఎస్ , సిపిఐ అగ్ర నాయకులు వారి కౌన్సిలర్లను క్యాంపుకు తరలించారు. 14న కొండగట్టు, 15న భద్రాచలం వెళ్లి దైవ దర్శనాలు చేసుకున్న కౌన్సిలర్లకు కాంగ్రెస్ షాక్ ఇచ్చింది. భద్రాచలంలో వీరుంటున్న హోటల్ పై దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ వారికి సమాచారం రావడంతో అత్యవసరంగా భద్రాచలం నుంచి బయలుదేరి , అత్యంత పకడ్బందీగా ఖమ్మం, వరంగల్, మంచిర్యాల జిల్లాల బిఆర్ఎస్ కీలక నాయకులతో కలిసి స్వయంగా బాల్క సుమన్ మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలోని తన స్వగృహానికి తరలించుకో గలిగాడు.ఇది జరిగేసరికి కాంగ్రెస్ నాయకుల అహం మరింత దెబ్బతిన్నది. ఎలాగైనా 16 తారీకు నాడు అడ్డుకుని వాయిదా వేయిస్తే, మళ్లీ కౌన్సిలర్ల కొనుగోలు గురించి ప్లాన్ చేయవచ్చని పోలీసులను ఉసిగొలిపి 16న కార్యాలయానికి రాకుండా గలాటా చేశారని బాల్క సుమన్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, సీతారామయ్యలు ఆరోపించారు. మారుతి నగర్ వద్ద ఆర్ఓబి ఎక్కే ముందు 14 మంది కౌన్సిలర్ లను అడ్డుకొని కాలం వెళ్లబుచ్చి, ఆర్వోబి మీద ఉన్న కాంగ్రెస్ నాయకులను అలాగే ఉంచి, మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు జమైతే కూడా పెద్దగా యాక్షన్ తీసుకోకుండా ఉండడంతో బాల్క సుమన్ అనుమానాలు వ్యక్తం చేశారు. కౌన్సిలర్లకు రక్షణ లేదు కాబట్టి మేం ఇప్పుడు కార్యాలయానికి రాలేము, దయచేసి అందరిని పంపిస్తే వస్తామని బిఆర్ఎస్, సీపీఐ అగ్ర నాయకులు పోలీసులతో స్పష్టం చేశారు.ఐతే పోలీసులు మారుతి నగర్ వద్దనే ఓన్లీ కౌన్సిలర్లనే చెప్పడంతో అలా ఆలస్యం అయిపోయింది. అందుకు తోడు ఎన్నికల అధికారిగా ఉన్న తహసిల్దార్ సతీష్ శర్మ నిర్దేశించిన సమయం కంటే ముందే వాయిదా వేస్తున్నట్లు ప్రకటించేశారు. దీంతో 17 కు ప్రమాణ స్వీకారం వాయిదా పడింది. అయితే ఇరు పార్టీల అగ్ర నాయకులు మోహరించడంతో శాంతిభద్రతల పేరిట వేలాది మంది పోలీసులను పెద్ద పెద్ద వాహనాలను, హెడ్ క్వార్టర్స్ లో రక్షణకు ఉపయోగించే కవచాలను, వజ్ర వాహనాన్ని 17వ తారీఖు తెల్లారే లోగా ఊళ్లో దించారు. క్యాతనపల్లి ని ఒక రకంగా దిగ్బంధించారు.

**17 న రణరంగం**

అయితే పరిస్థితి తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉండడంతో అటు కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలు ఇన్చార్జిగా మంత్రి పొన్నం ప్రభాకర్ ను, పార్టీ కీలక నాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణ ను నియమించగా, బిఆర్ఎస్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ని నియమించింది. అత్యంత భారీ భద్రత మధ్య ఎన్నికలు జరిగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయగా, ఒక దశలో ఐడెంటిటీ కార్డు లేకపోతే విలేకరులను సైతం ఆర్వోబీ పైకి అనుమతించలేదు. (మున్సిపల్ కార్యాలయానికి ఆర్వోబి పైనుండే వెళ్లాలి)ఇక ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన బిఆర్ఎస్, సిపిఐ కౌన్సిలర్లను మారుతి నగర్ మొదటి బ్యారికేడ్ వద్దనే పోలీసులు ఆపేశారు. ఎట్టి పరిస్థితులను కౌన్సిలర్లను తప్ప ఇతరులను పంపించేది లేదనడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిన్న కూడా వాయిదా వేసేలా పోలీసులు పని చేశారని, పోలీసులు పూర్తి స్థాయిలో వివేక్ కనుసన్నల్లో పనిచేస్తున్నారని, మా కౌన్సిలర్లను వదలలేము, పోలీసులపై మాకు నమ్మకం లేదంటూ బాల్క సుమన్ గట్టిగానే వాదించారు. ఎసిపి వెంకటేశ్వర్లు స్పష్టమైన హామీ ఇవ్వడంతో బాల్క సుమన్ అక్కడే ఆగిపోయి కౌన్సిలర్లను పంపించారు. అదే సమయంలో బిఆర్ఎస్ మహిళా కౌన్సిలర్ ఒకరు కిడ్నాప్ గురయ్యారంటూ కంప్లైంట్ వచ్చిందని పోలీసులు బబ్బెర స్వర్ణలత అనే కౌన్సిలర్ ను ఆపి ప్రశ్నించారు. తను బిఆర్ఎస్ టికెట్ మీదనే గెలిచానని, తనని ఎవరు కిడ్నాప్ చేయలేదంటూ ఆమె చెప్పడంతో కాస్తాలస్యంగా ఆమెను కార్యాలయంలోనికి పంపించారు. కేవలం టిఆర్ఎస్ కౌన్సిలర్లు 14 మంది మాత్రమే లోపలికి పోయిన క్రమంలో ప్రశాంతంగా ప్రమాణ స్వీకారం అయిపోతుందనీ, చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక కూడా అయిపోతుందని అందరు భావించారు. ఎందుకంటే 22 మందిలో 14 మంది సభ్యులు ఉన్నారు కాబట్టి వాళ్లు కూడా కార్యాలయం లోపలికి వెళ్లారు కాబట్టి చైర్మన్ ఎంపిక అవుతుందని అందరు అనుకున్న క్రమంలో.., మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీ కృష్ణలు తమ కౌన్సిలర్లతో హాల్లోకి ఎంటర్ అయ్యారు. దాదాపు గంట సమయం గడిచినప్పటికీ పాత్రికేయులను, డిపిఆర్ఓ ను గానీ లోపలికి పంపించకుండా అధికారులు, పోలీసులు బయటనే అందర్నీ కట్టడి చేశారు. కాసేపటికి మంత్రి ప్రమాణ స్వీకార గది లోనుండి బయటికి వచ్చి తన అనుచరులతో ఏదో మాట్లాడి, కార్యాలయం వెలుపల కాసేపు ఉండి హడావిడిగా వెళ్లిపోయారు.

**మాపై దౌర్జన్యం చేశారు: మంత్రి వివేక్**

కౌన్సిల్ కార్యాలయం ముందు కేవలం పాత్రికేయులు తప్ప ఏ పార్టీ నాయకులు లేరు. ఉంటే ఒకరిద్దరు కాంగ్రెస్ నాయకులు తప్ప కానీ పోలీసులు చూపించిన అత్యుత్సాహానికి పాత్రికేయులు సైతం కింద పడిపోయారు. మంత్రి, ఎంపీ వెళ్తుండగా కనీసం ప్రెస్ వారికి కూడా మాట్లాడే ఛాన్స్ ఇవ్వలేదు.లోపల ఏం జరిగిందో తెలుసుకుందామంటే అడ్డుకున్నారు. ఇక మంత్రి ఒకే ఒక మాట మాట్లాడారు. "లోపల గొడవ అయింది.మాపై వాళ్లే దౌర్జన్యం చేశారు" అని చెప్పి వెళ్ళిపోయారు. ఇది జరిగిన 50 నిమిషాల తర్వాత ఎన్నికల అధికారి బయటికి వచ్చి లోపల "ఇరు వర్గాలు" కొట్లాడుకోవడంతో వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అలా ప్రకటించి వెంటనే లోపలికి వెళ్ళిపోయి మళ్లీ తలుపులు వేసుకున్నారు. కనీస వివరాలు కూడా ప్రెస్ కు అందించలేదు.

**అసభ్యంగా ప్రవర్తించారు: మహిళ కౌన్సిలర్లు**

కాగా మంత్రి కాన్వాయ్ వెళ్లిపోయిన తర్వాత గేటు బయట ఉన్న మీడియా ప్రతినిధులతో కార్యాలయం లోపల ఉన్న మహిళా కౌన్సిలర్లు మాట్లాడానికి ప్రయత్నించారు.అయితే డోర్లు మెషడోర్లతో సహా వేసి ఉండడంతో సరిగా కనబడలేదు. కానీ వారు గట్టిగానే వాయిస్ ఇచ్చారు.మీడియానే రక్షించాలి .మేమిక్కడ అందరము ఉన్నాము. మాపైన కాంగ్రెస్ కౌన్సిలర్లు దౌర్జన్యం చేశారు. మహిళలను కూడా చూడకుండా అసభ్యంగా ప్రవర్తించారు. దండం పెట్టి వేడుకున్నా కూడా మంత్రి, ఎంపీ లు కనికరించలేదు.వారి ముందే దుశ్శాసనల్లా ప్రవర్తిస్తుంటే మేము చచ్చిపోయినంత పని అయిందంటూ మహిళా కౌన్సిలర్లు మీడియాకు చెప్పారు. అయినప్పటికీ కూడా అధికారులు ఈ విషయమై ప్రకటన చేయలేదు. వివరణ కూడా ఇవ్వలేదు.వెంటనే అధికారులు సైతం వెళ్ళిపోయారు.ఇక తప్పని పరిస్థితుల్లో సిపిఐ కీలక నాయకులు వచ్చి తమ కౌన్సిలర్లను తీసుకువెళ్లారు.

**లాఠీచార్జ్ ఎందుకయింది..?**

ఇక లోపల ఈ వ్యవహారం నడుస్తుండగా బయట మారుతి నగర్ ఆరోబి స్టార్ట్ వద్ద లాఠీఛార్జి చోటుచేసుకుంది. తమ కౌన్సిలర్లు కార్యాలయంలోకి పోయిన తర్వాత కొద్ది మందితో బాల్క సుమన్, సిపిఐ నాయకులు అక్కడ ఉండగా.., అదే రూట్లో మంత్రి, ఎంపీ గారి కాన్వాయ్ వచ్చింది. కాన్వాయ్ తో పాటు బ్యారికేడ్లను తోసుకొని వందల మంది ఇతర ప్రాంత పార్టీ కార్యకర్తలు వస్తుండడాన్ని గమనించి ఇక్కడి పోలీసులతో పాటు బిఆర్ఎస్ కీలక నాయకుడు పోలీసులకు సమాచారం అందించారు.కాంగ్రెస్ వాళ్లు రెచ్చగొడుతూ వస్తున్నారు ఏసీపీ సార్ అంటూ చెప్పారు. అయినప్పటికీ వెంటనే పోలీసులు ఆ సమూహాన్ని ఆపలేకపోయారు. వారు వీరు కలవడం , దాడి చేసుకోవడం, ఒకరు కొట్టుకోవడం జరిగింది. ఇందులో రాళ్లు ఎవరు వేశారనేది ఇంకా స్పష్టత రాలేదు కానీ , దురదృష్టవశాత్తు ఒక కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఒక కాంగ్రెస్ కార్యకర్త గాయపడ్డాడు. ఒకరిద్దరు బి ఆర్ ఎస్ నాయకులకు లాఠీ దెబ్బలు తగిలాయి. చాలామందికి గాయాలయ్యాయి.

**ఎన్నికల కమిషన్ మౌనమెందుకు..,?**

చైర్మన్ , వైస్ చైర్మన్ ఎలక్షన్ కూడా ఎన్నికల కమిషన్ కనుసన్నల్లోనే జరగాలి. అయితే ఇక్కడ కేవలం 14 మంది ఓ గ్రూపు, ఏడుగురు ఒక గ్రూపు రెండు పోలీసు వెహికల్స్ లలో సెక్యూరిటీ కల్పించి ఒక బస్సులో వీళ్లను, మరో బస్సులో మరో గ్రూపును తరలించి ప్రమాణ స్వీకారం చేయిస్తే అయిపోయే చిన్న విషయాన్ని శాంతి భద్రతల సమస్యగా మార్చారు. రాష్ట్రస్థాయి ఇష్యూ గా చేశారు. ప్రభుత్వానికి పాలకులకు పూర్తిస్థాయిలో పోలీసులు , అధికారులు లొంగిపోయి వ్యవహరించారని ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. బయట ప్రాంతం వారికి ఇది పూర్తిగా తెలియనప్పటికీ క్యాతనపల్లి, మంచిర్యాల ప్రాంతంలో స్పష్టంగా అర్థం అయిపోయింది. ఇప్పటికైనా ఎలక్షన్ కమిషన్ స్పందించి గెలిచిన కౌన్సిలర్లతో పాలకవర్గం ఏర్పాటు చేయించాల్సిన అవసరం ఉంది.ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది.

## ప్రజలు వ్యక్తం చేస్తున్న కొన్ని ప్రశ్నలు

- బిఆర్ఎస్ కౌన్సిలర్లు వెళ్లిన దారిలో అప్పటికే అక్కడ ఉధృత పరిస్థితులు నెలకొని ఉండగా మంత్రి,ఎంపి లు అదే రూట్ లో వచ్చేలా ఎలా ప్లాన్ చేశారు.
- 163 బిఎన్ఎస్ నడుస్తుండగా పలు పార్టీల కార్యకర్తలు అంతమంది గుమకూడి ఉంటే, ప్రదర్శనగా వస్తూ ఉంటే పోలీసులు ఎందుకు నిలవరించలేకపోయారు.
- రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ యాక్ట్ ఉన్నప్పుడు ఇతర మండలాలు, ఇతర ప్రాంతాల నుంచి అన్ని వేల మంది ఎలా రాగలిగారు.
- ఒక పార్టీకి సంబంధించి 14 మంది సభ్యులు ఉన్నప్పుడు మరో పార్టీకి ఏడుగురు మాత్రమే సభ్యులు ఉన్నప్పుడు ఎవరు ఎవరిని లాగడానికి ప్రయత్నిస్తున్నారు.
- 16 తారీకున జరిగిన చైర్మన్ ఎంపిక వివరాలు, 17 తారీకు నాడు కౌన్సిల్ లోపల ప్రమాణస్వీకారం సందర్భంగా జరిగిన దుశ్చర్యలు , మహిళా కౌన్సిలర్ల ఆరోపణపై సీసీ ఫుటేజ్ ఎందుకు బయట పెట్టడం లేదు.
- 16 నాడు జరిగిన సంఘటనలు తెలిసి కూడా 17 నాడు పోలీస్ ఉన్నతాధికారులు, ఇంటెలిజెన్స్ వారు కౌన్సిలర్ల రక్షణ కోసం చేపట్టిన చర్యలు ఏమిటి.

# భూసేకరణ పేరుతో ప్రాజెక్టుల పనులు ఆపొద్దు

**మొదటి పేజీ తరువాయి**

హెలికాప్టర్ లో చేరుకున్న ముఖ్యమంత్రికి నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌లకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, గండ్ర సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్ , ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా లు పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పాయింట్ ను సందర్శించిన ఆయన ఆయా శాఖల మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు పనుల్లో వేగవంతం చేయాలని, జూన్ 2 లోపల భూసేకరణ కోసం 600 కోట్లు మంజూరు చేస్తామన్నారు. బడ్జెట్ లోపే అన్ని అంచనాలను ప్రభుత్వం ముందు ఉంచి ఆమోదం తీసుకోవాలని, మార్చిలో మంత్రి వర్గ సమావేశం ఏర్పాటు చేసి అన్ని అంచనాలకు ఆమోదం తెలియజేస్తామన్నారు. నెల లోపల దేవాదుల పంప్ రిపేర్ పనులు పూర్తి చేయాలని, అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎంఎల్ ఏ లు,అధికారులతో దేవాదులపైన కమిటీ హాల్ లో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని, అన్ని ప్రాజెక్టుల భూ సేకరణ కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తామన్నారు. పరిహారం గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేస్తామని ఆయన ఈసందర్భంగా తెలిపారు. భూ సేకరణ జాప్యం వల్ల ప్రాజెక్ట్ ల పనులు ఆగడానికి వీలు లేదని, రామప్ప చెరువు నుంచి జంపన్న వాగు కు నీరు అందించే ప్రణాళిక పైన నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

**2027 డిసెంబర్ మాసాంతానికి దేవాదుల పూర్తి...మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

2027 డిసెంబర్ మాసంతానికి దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి 5.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరుతో పాటు త్రాగు నీరు అందిస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర



సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేవాదులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు లకు అవసరమైన భూసేకరణను జూన్ 2 నాటికి పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. 2001 లో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు జరుగుతున్న 2026 నాటికి అనుకున్న పురోగతి సాధించ లేక పోయిందన్నారు. అయితే సొరంగ మార్గంతో పాటు పంప్ హౌస్ లలో ఎదురౌతున్న సమస్యలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించించందని అన్నారు. దేవాదులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను జూన్ 2 నాటికి పూర్తి చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అందుకు అవసరమైన నిధులను విడుదలకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అభినందనీయమని మంత్రి ప్రశంసించారు. గోదావరి జలాశయాలలో చుక్క నీటిని వదులుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే జలాశయాలలో తెలంగాణా వాటా పరిరక్షణకు చర్యలు మొదలయ్యాయన్నారు. అటు బి,ట్రిబ్యునల్,కే. ఆర్ యం బి ,సుప్రీంకోర్టుతో పాటు కేంద్ర ప్రభుత్వం వద్ద పోరాటం చేస్తున్నది తామేనని ఆయన తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు కొందరు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అటువంటి ప్రచారాలను త్రిప్పి కొట్టడంతో పాటు తెలంగాణా సమాజం అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణా ప్రజలకు ఉద్బోధించారు.

# దేశంలోనే వేగవంతమైన మెట్రో...



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (నినాదం):**

దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో సేవలు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ప్రారంభమయ్యాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఈ సర్వీసులను లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించారు. ఈ మెట్రో గంటకు గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఈ మీరట్ మెట్రో దేశంలోనే అతి వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలిచింది. మీరట్ మెట్రో సేవలు ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఆధునిక రవాణా వ్యవస్థతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు సౌకర్యం కలుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నమో భారత్ రైలు సేవలను కూడా ప్రధాని ప్రారంభించారు. ఢిల్లీ–మీరట్ మధ్య రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టీఎస్) కారిడార్‌పైనే మీరట్ మెట్రో కూడా నడవడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. దేశంలో ఒకే మౌలిక వసతులపై రెండు వేర్వేరు రైలు సేవలు నడవడం ఇదే తొలిసారి. నమో భారత్ రైలు సాధారణంగా గంటకు 160 కి.మీ., గరిష్ఠంగా 180 కి.మీ. వేగంతో ప్రయాణిస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా రూ.12,390 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. 82 కిలోమీటర్ల ఢిల్లీ–మీరట్ నమో భారత్ ఆర్ఆర్‌టీఎస్ కారిడార్‌ను పూర్తి స్థాయిలో ప్రారంభించారు. దీంతో ఢిల్లీ, మీరట్ మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది.

# అగ్రకుల కక్ష.. పసికందుకు శిక్ష



బాధితులకు మర్రి తక్షణ సాయం



పోలీసులతో వారిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

ఎట్టకేలకు పోలీసులు బాధ్యులపై కేసునమోదుచేసారు.వింటే గుండె బరువెక్కే ఈ విషాద ఘటన జిల్లా వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది.

**వివరాలిలా ఉన్నాయి.....**

జిల్లా లోని కుమ్మెర గ్రామంలో ప్రతి ఏటా మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 15 నుంచి 20 వరకు ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా రజక సామాజిక వర్గానికి చెందిన గణేష్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి దర్శనానికి వెళ్లారు. దర్శనం కోసం రూ.100 చెల్లించాలని కోరగా, దాని కారణం ఏమిటని ప్రశ్నించడంతో వివాదం చెలరేగినట్లు బాధితుడు తెలిపారు. అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గణేష్‌ను టెంకాయల గదిలో బంధించి సుమారు మూడు గంటల పాటు విచక్షణా రహితంగా దాడి చేసినట్లు ఆరోపించారు. ఈ సమయంలో తన భర్తను కాపాడాలని ప్రయత్నించిన గణేష్ భార్య మౌనికపై కూడా దాడి జరిగిందని పేర్కొన్నారు. మౌనిక చేతుల్లో ఉన్న రెండు నెలల చిన్నారిని అమానవీయంగా తోసేయడంతో పాప నేలపై పడిపోయి తీవ్రంగా గాయపడిందని, అనంతరం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు విలపించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన స్పందన లభించలేదని బాధిత కుటుంబం ఆరోపించింది. అంతేకాకుండా తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన స్థానంలో, తమ కుటుంబంపైనే కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని



డిమాండ్ చేస్తూ రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు. బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు టి. చిరంజీవులు, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, సామాజిక కార్యకర్త తీన్మార్ మల్లన్న తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి బాధిత కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేసి, పాప సమాధి వద్ద నివాళులర్పించారు. ప్రజా సంఘాల నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



## మళ్లీ ఆసుపత్రిలో చేరిన శరద్ పవార్

**పూణే, ఫిబ్రవరి 21 (నినాదం):**

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ఆదివారం మళ్లీ ఆసుపత్రిలో చేరారు. అస్వస్థతకు గురికావడంతో పూణేలోని రూబీ హాల్ క్లినిక్ ఆసుపత్రిలో చేరారు. తన తండ్రి దగ్గు, గొంతు ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నారని ఆయన కుమార్తె, బారామతి ఎంపీ సుప్రియా సూలే తెలిపారు. అనారోగ్యం కారణంగా చికిత్స పొంది ఆయన వారం రోజుల క్రితమే ఇంటికి తిరిగి వచ్చారు. శరద్ పవార్ డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. శరద్ పవార్ ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలియాల్సి ఉంది. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.

# రామచందర్ రావు అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి**

ఆయన నివాసం వద్ద పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. రామచందర్ రావు నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. రామచందర్ రావును అరెస్టు చేసిన సమయంలో పోలీసులు, బీజేపీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో రెండు వర్గాల మధ్య ఇటీవల ఘర్షణ జరిగిన నేపథ్యంలో అక్కడకు వెళ్లేందుకు రామచందర్ రావు సిద్ధమయ్యారు. అదే సమయంలో కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ వారు దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ అక్కడకు కూడా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయం నుంచి రామచందర్ రావును గృహ నిర్బంధం చేసిన పోలీసులు, ఆ తర్వాత అరెస్టు చేశారు.
రామచందర్ రావు అరెస్టును ఖండించిన కిషన్ రెడ్డి రామచందర్ రావు అరెస్టును కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. బాన్సువాడ, కామారెడ్డిలకు ఆయన వెళ్లకుండా అడ్డుకోవడం దారుణమని అన్నారు. కామారెడ్డిలో ఎమ్మెల్యే ఇంటిపై దాడి జరిగిందని, ఇది ఆందోళనకరమని ఆయన అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డిలో గెలిచినందుకు కాటిపల్లి వెంకటరమణారెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు పాల్పడటం సరికాదని అన్నారు.

# ఉగ్రదాడికి ప్లాన్

**మొదటి పేజీ తరువాయి**

భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. ఆ పోస్టర్ల గురించి తెలుసుకునేందురు దర్యాప్తు చేపట్టిన స్పెషల్ సెల్ తమిళనాడులో కార్యకలాపాలు సాగిస్తున్న ఈ నెట్‌వర్క్‌ను గుర్తించారు. ఆరుగురు వ్యక్తులు తిరుప్పూర్‌లోని వస్త్ర కర్మాగారాల్లో పని చేస్తున్నారని, నకిలీ ఆధార్ కార్డును కలిగి ఉన్నారని దర్యాప్తు అధికారులు కనుగొన్నారు. తిరుప్పూర్‌కు చేరిన స్పెషల్ సెల్, స్థానిక పోలీసుల సాయంతో ఆరుగురిని ఆరెస్ట్ చేశారు.

**బంగాల్‌లోనూ మరో ఇద్దరు అరెస్ట్**

తిరుప్పూర్‌లోని ఉతుకులి నుంచి ఇద్దరు, పల్లడం నుంచి ముగ్గురు, తిరుమురుగన్‌పూండి ప్రాంతం నుంచి ఒకరు అరెస్టయ్యారు. వారు మిజానూర్ రెహమాన్, మహ్మద్ షబత్, ఉమర్, మహ్మద్ లితాన్, మహ్మద్ షాహిద్, మహ్మద్ ఉజ్జల్‌గా గుర్తించారు. అలాగే బంగాల్ నుంచి మరో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అరెస్టైన వారిలో కొందరు బంగ్లాదేశ్ పౌరులని, వారు తమ అసలు గుర్తింపును దాచేందుకు నకిలీ ఆధార్ కార్డులు వినియోగించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టైన వారిని తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల కోసం రైలులో దిల్లీకి తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డుల స్వాధీనం**

విదేశీ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు భారత్‌లో పెద్ద ఎత్తున ఉగ్రదాడి చేయాలని వీరు ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు. వారితో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు చెప్పారు. ఇక ఆపరేషన్ సమయంలో ఎనిమిది మొబైల్ ఫోన్లు, 16 సిమ్ కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిజిటల్ ఆధారాలు, ఇతర వ్యక్తులతో ఉన్న సంబంధాలపై దర్యాప్తు కొనసాగుతోంది. బంగ్లాదేశ్‌కు చెందిన తంజీమ్ సంస్థలతో వీరి సంబంధాలపై మరింత విచారణ చేపట్టనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఉగ్ర ముఠాతో సంబంధం ఉన్న మరికొందరి కోసం గాలింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

**ఏఐ సమ్మిట్ సందర్భంగా కశ్మీర్ పోస్టర్లు**

ఈ ఎనిమిది మంది సోషల్ మీడియా ద్వారా పరస్పరం సంప్రదింపులు కొనసాగించిటన్లు పోలీసులు తెలిపారు. పాకిస్థాన్‌కు చెందిన ఉగ్ర సంస్థలకు మద్దతుగా పోస్టులు పెట్టినట్లు గుర్తించినట్లు చెప్పారు. ఈ ఎనిమిది మందిలో నలుగురు ఇటీవల జరిగిన ఏఐ సమ్మిట్ సందర్భంగా దిల్లీకి వచ్చి 'ఫ్రీ కశ్మీర్' వంటి ప్రేరేపణాత్మక పోస్టర్లు మెట్రో స్టేషన్‌లో అతికించినట్లు పోలీసుల తెలిపారు. ఆ తర్వాత తిరిగి తమిళనాడు, బంగాల్‌కు వెళ్లినట్లు వెల్లడించారు.

**ఉగ్రముప్పు హెచ్చరికతో దిల్లీలో హైఅలర్ట్**

దేశ రాజధాని దిల్లీలో ఉగ్ర దాడులు జరిగే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో శనివారం దిల్లీ హైఅలర్ట్ ప్రకటించారు. దిల్లీలోని ఎర్రకోట, చాందీని చౌక్, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు కుట్ర పన్నిట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. అందుకోసం భార మొత్తంలో పేలుడు పదార్థాలను వినియోగించే అవకాశముందని తెలిపాయి. దీంతో అప్రమత్తమైన భద్రతా సంస్థలు దిల్లీలో హైలర్ట్ ప్రకటించి, బాంబ్ స్క్వాడ్‌తో బృందాలు రంగంలోకి దిగాయి. దేవాలయాలు, రద్దీగా ఉండే ప్రదేశాల్లో అదనపు సిబ్బందిని మోహరించాయి. ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో మసీదు పేలుడు ఘటనకు ప్రతీకారంగా భారత్‌లో భారీ ఉగ్రదాడి చేయాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం.

## సిద్దిపేటలో యాదవుల రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సభ పాల్గొన్న బెల్లి చంద్రశేఖర్ యాదవ్



**దుబ్బాక, ఫిబ్రవరి 22 ని(నాదం) :** సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని భూంపల్లిలో యాదవ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లీ చంద్రశేఖర్ యాదవ్ , బెల్లీ మధుకర్ యాదవ్, దండ బోయిన రాజు యాదవ్, అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కుల రాజ్యాధికార పార్టీల వ్యవస్థాపకులు బత్తుల సిద్దేశ్వర్,మాల మహా రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొంగర నరహరి మాదిగ, రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ముక్క ప్రభాకర్ , కె విజయకుమార్ ఉపాధ్యక్షులు, వడ్డెర రాజ్యాధికార పార్టీ అధ్యక్షురాలు గుత్తి రమ్య, మున్నూరు కాపు రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల రామ్ నర్సయ్య, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతుల మల్లయ్య, రజక రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, రజక రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు శనిగరం సత్యం, గౌడ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అంతటి హరిప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, గంగపుత్ర రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బండారి గంగాధర్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, సంతోష్ కుమార్, బతుకుల వెంకటేశం యాదవ్, వాసర యాదగిరి యాదవ్ , బొడ్డు పోచయ్య యాదవ్, చిరంజీవి యాదవ్, దండ బోయిన రమేష్ యాదవ్, కంపే స్వామి యాదవ్, గూడెం సత్యనారాయణ యాదవ్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కుల సంఘాలకు రాజ్యాధికార పార్టీల సమావేశాలు ఏర్పాటు చేసి అనంతరం అందరితో చర్చించి ప్రక్షాళన చేసి బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం నూతన పార్టీ ఏర్పాటు చేస్తామని తెలిపారు.బీసీల రాజ్యాధికారం కోసం చేస్తున్న పోరాటానికి అన్ని కుల సంఘాలు సహకరించాలని పేర్కొన్నారు.

## సిద్ధాంతి ముదిరాజ్ భవనం ప్రారంభించిన వాకాటి శ్రీహరి ముదిరాజ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 22 (నినాదం) :** శంషాబాద్ మండల సిద్ధాంతి ముదిరాజ్ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. శంషాబాద్ మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మెరుగు సురేష్ ముదిరాజ్ , మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, ఆధ్వర్యంలో ఆదివారం సిద్ధాంతి ముదిరాజ్ భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్, మాజీమంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి , ఈటెల రాజేందర్ ముదిరాజ్, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బి ఆర్ ఎస్ ఇన్చార్జి కార్తిక్ రెడ్డి, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భవనము అన్ని సమావేశాలకు విద్యార్థులు చదువుకోవడానికి శుభకార్యాలకు అనుకూలంగా ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ముదిరాజ్ , టీపీసీసీ సభ్యులు ముద్ద గోని వేణు గౌడ్, అందే బాబయ్య ముదిరాజ్, డిఎల్ పాండు ముదిరాజ్, బైరమోని మల్లేష్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి శంషాబాద్ తన్వి రాజు ముదిరాజ్ ,శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ ,శంషాబాద్ టౌన్ అధ్యక్షులు సంజయ్ యాదవ్ , శంషాబాద్ మాజీ సర్పంచ్లు ఆర్ గణేష్ గుప్తా, రాచమల్ల సిద్దేశ్వర, సీనియర్ నాయకులు జలపల్లి నరేందర్ ,చంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి బూర్కుంట సతీష్, కొత్తూరు కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ , పాలమకుల్ సర్పంచ్ కోటేష్ గౌడ్, మదనపల్లి సర్పంచ్ మౌనిక ఆంజనేయులు ముదిరాజ్, నాగారం సర్పంచ్ లింగ ముదిరాజ్, నాగర్ కుంట సర్పంచ్ మల్లేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు..

## బీరప్ప స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట, ఫిబ్రవరి 22(నినాదం):** సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో బీరప్ప కామరథీ కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుగుతుంది. ఆదివారం బీరప్ప స్వామి ఉత్సవాల్లో పాల్గొన్నారు ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణలో ఇలాంటి పండుగలు ముఖ్య పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుంపటి యాదగిరి, దుంపటి ప్రవీణ్, కరికే మల్లేశం, దుంపటి అనిల్, దుంపటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగ గాయత్రి మాత విగ్రహా ప్రతిష్ట మహోత్సవం

**దుబ్బాక, ఫిబ్రవరి 22: (నినాదం) :** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేట పరిధిలో వేద గాయత్రి రుషి పరివార్ ట్రస్ట్ (విజిఆర్పి), ఎస్ ఎస్ వై ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గాయత్రీ మాత దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శుక్రవారం నుంచి నేటి వరకు మూడు రోజులపాటు విశేష పూజలు, కీర్తనలు,భజనలు, మంటపదేవత పూజలు, హోమం, ఉపనిషత్ పారాయణం, చిన్నారులచే భక్తి గీతాల నృత్యాలు, కత్తి యుద్ధాల ప్రదర్శన, భక్తి ప్రవచనాలు వంటి విశేష కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు ఆదివారం నాడు 54 యజ్ఞ కుండలాల వద్ద 216 జంటలతో శ్రీ విశ్వ గాయత్రీ హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటుగా సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయలచే వండిన ఆహార పదార్థాలతో కూడిన అన్న ప్రసాద వితరణ చేశారు. దేవాలయ నిర్మాణంలో తమ వంతు సహకారం అందించాలని ఆలయ ట్రస్టీ మెంబర్ మనోజ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్, కౌన్సిలర్లు వనం రమేష్, నందాల శ్రీకాంత్, సర్పంచులు కొండ విఠోబా, వ్యాపారవేత్తలు చింతరాజు, పలువురు హాజరైనారు.

# మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం

### తుడుం దెబ్బ ఆధ్వర్యంలో భారీ సభ

**ఆదిలాబాద్ /నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22.( నినాదం) :** అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8వ తేదీన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొమురం భీం కాలనీలో ఆదివాసీ మహిళా సంఘం (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు సంఘం నేతలు ప్రకటించారు. ఆదివారం జరిగిన సన్నాహక సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పెందూరు దాది రావు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదివాసీ మహిళల సాధికారత, హక్కులు, భద్రత, విద్య మరియు ఆరోగ్యం వంటి అంశాలపై ఈ సభలో ప్రధానంగా చర్చించనున్నట్లు తెలిపారు. మహిళలపై జరుగుతున్న అణచివేతను ఎండగట్టడంతో పాటు, సమానత్వం కోసం పోరాడాల్సిన అవసరం



ఉందన్నారు. మార్చి 8న భారీ ర్యాలీ, బహిరంగ సభ మరియు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మహిళల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని పేర్కొంటూ.. ఈ సభకు ఆదివాసీలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, కార్మిక కర్షక వర్గాలు మరియు అన్ని విభాగాల మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**
ఈ సన్నాహక సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉయిక సుదర్శన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నైతం రమేష్,



యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గెడం విష్ణు, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఉయిక ఇందిర, విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలాం వరుణ్, సోయం లలిత, ఆత్రం గణపతి, వేడమ ముకుందరావు మరియు ఇతర ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో జిల్లా క్రీడాకారుల హవా : యోగాలో పథకాల పంట





**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22.( నినాదం):** రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలలో జిల్లా క్రీడాకారులు తమ అద్భుత ప్రతిభను చాటుతూ మరిన్ని పతకాలను సొంతం చేసుకున్నారు. ఆదివారం జరిగిన వివిధ క్రీడా విభాగాల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు పతకాల వేటలో ముందు వరుసలో నిలిచారు. ముఖ్యంగా యోగా విభాగంలో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. రిథమిక్ యోగా అండర్-14 సబ్ జూనియర్ బాలుర విభాగంలో మాగం చరణ్ అద్భుత ప్రదర్శన కనబరిచి వెండి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అలాగే అండర్-25 విభాగంలో దిలీప్ తన నైపుణ్యంతో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాకు బంగారు పతకాన్ని అందించాడు. ?రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా క్రీడా యంత్రాంగం, కోచ్‌లు మరియు క్రీడాభిమానులు అభినందించారు. క్రీడాకారుల పట్టుదల, కఠిన శ్రమ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు కొనియాడారు. జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టిన ఈ యువ క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు



## లేని భూమిని ఉన్నట్లు చూపి రూ. 17 లక్షల మోసం నిందితుడి అరెస్ట్



**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 22.నినాదం :** భూమి అమ్మకానికి ఉందంటూ ఒక వ్యక్తిని నమ్మించి, రూ. 17 లక్షలు వసూలు చేసి మోసానికి పాల్పడిన నిందితుడిని కాగజ్‌నగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరు పరచగా, కోర్టు 14 రోజుల రిమాండ్ విధించినట్లు రూరల్ ఎస్.ఐ సందీప్ తెలిపారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కౌటాల మండలం బోధంపల్లి గ్రామానికి చెందిన రామటెంకి ప్రకాష్ బ్రోకర్‌గా వ్యవహరించి కాగజ్‌నగర్‌కు చెందిన కృష్ణ అనే వ్యక్తికి మాలిని గ్రామ పరిధిలో తనకు ఐదు ఎకరాల పట్టా భూమి ఉందని ప్రకాష్ నమ్మబలికాడు. వాస్తవానికి అక్కడ ఎటువంటి భూమి లేనప్పటికీ, ఉన్నట్లుగా నమ్మించి బాధితుడి నుంచి విడతల వారీగా రూ. 17 లక్షలు వసూలు చేశాడు డబ్బులు చెల్లించిన తర్వాత బాధితుడు కృష్ణ తనకు ఆ భూమిని చూపించాలని కోరగా నిందితుడు ప్రకాష్ కాలయాపన చేస్తూ వచ్చాడు. తీరా ఆ భూమి గురించి ఆరా తీయగా, అది అబద్ధమని బాధితుడికి తేలింది. మోసపోయానని గ్రహించిన బాధితుడు తన డబ్బులు తిరిగి ఇవ్వాలని నిందితుడిని నిలదీయగా, ప్రకాష్ అతడిని బెదిరింపులకు గురిచేశాడు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కాగజ్‌నగర్ రూరల్ ఎస్.ఐ సందీప్ కుమార్ దర్యాప్తు చేపట్టి నిందితుడు రామటెంకి ప్రకాష్‌ను అదుపులోకి తీసుకున్నారు విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించడంతో, అతడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు న్యాయస్థానం నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు భూముల కొనుగోలు విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి బ్రోకర్ల మాటలు నమ్మి మోసపోవద్దు. భూమికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే లావాదేవీలు జరపాలి అని ఎస్.ఐ సందీప్ కుమార్ తెలిపారు.

## గాయత్రీ దేవి విగ్రహ ప్రతిష్ట పూజా

### రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్.శ్రీ.బక్కి వెంకటయ్య దుబ్బాక నియోజకవర్గం

**దుబ్బాక ఫిబ్రవరి 22 (నినాదం) :**
ఈరోజు దుబ్బాక మండలం ఆకారంలో గ్రామంలో గాయత్రీ దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమా నికి చైర్మన్ వెంకటయ్య ఆహ్వానించగా,చైర్మన్ గారు హాజరు అయి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనం తరం ఆలయ అర్చకులు చైర్మన్ వెంకటయ్య గారికి శాలువాతో సన్మానం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వదించి, కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య పాటు దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు,స్థానికులు ఇతరులు పాల్గొన్నారు

## కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్‌కు బికి తండా సర్పంచ్ ఘన సన్మానం

**కోదాడ, ఫిబ్రవరి 22(నినాదం):**
కోదాడ పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌ను బికి తండా సర్పంచ్ బానోతు ఝాన్సీ బాలాజీ ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో చైర్‌పర్సన్ తీసుకుంటున్న చొరవ ప్రశంసనీయమని పేర్కొంటూ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లా డుతూ పట్టణంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు మున్సిపల్ పాలక వర్గం కృషి చేస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ నాలోతు చైతన్య, 8వ వార్డు కౌన్సిలర్ హరినాథ్, మాజీ సర్పంచ్ రాములు నాయక్, స్వామి నాయక్, హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**కల్వకుర్తి, ఫిబ్రవరి 22 (నినాదం) :** కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామానికి చెందిన కంఠం బాల్ చెన్నయ్య కు మంజూరైన 27,000/- రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం గ్రామ సర్పంచ్ భీమయ్య, ఉపసర్పంచ్ కేశవులు, దారమోని గణేష్,ఎస్ ఆర్ రవి లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ల సహకారంతో బాధితులకు అందజేయడం జరిగిందన్నారు.

## సిద్దిపేటలో పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట , ఫిబ్రవరి 22(నినాదం):** సిద్దిపేట పట్టణం లోని వివాహ శుభకార్యాలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, సిద్దిపేట పట్టణంలోని తెలంగాణ భవన్ లో జరిగిన వివాహానికి, బైరి అంజయ్య గార్డెన్ లో జరిగిన వివాహానికి, పోలీస్ కన్వీన్షన్ లో జరిగిన వివాహానికి, వయోల గార్డెన్ లో జరిగిన వివాహానికి, ఆర్ ఎస్ మెట్రో గార్డెన్ లో జరిగిన వివాహానికి, సామ్ ప్రైమ్ గార్డెన్ లో జరిగిన వివాహానికి , పటేల్ గార్డెన్ లో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, హరిత హోటల్ జరిగిన 21ర్ డే ఫంక్షన్ కి, పద్మ నాయక బంకెట్ హల్ లో జరిగిన నిశ్చితార్థం, వి ఏ ఆర్ గార్డెన్ లో జరిగిన నూతనవస్త్రాలంకరణ కార్యక్రమం లో హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్..



**చేవెళ్ల ఫిబ్రవరి 22 (నినాదం):** చేవెళ్ల మున్సిపాలిటీ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రేపు చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్లో నిర్వహించనున్న సన్మాన కార్యక్రమ సభను విజయవంతం చేయాలని చేవెళ్ల మున్సిపాలిటీ 14వ వార్డు సభ్యుల మద్దెల శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 11 గంటలకు సన్మాన సభ ఉంటుందని, ఈ సభలో చైర్పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారు శైలజా ఆగిరెడ్డి, బక్క రెడ్డి మాధవియాదిరెడ్డి సోలిపురం సుచితబల్వంత్ రెడ్డి, దావల్ గారి గోపాల్ రెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింహులు, కృష్ణ నాయక్ లకు సన్మాన కార్యక్రమం ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, కార్యకర్తలు నాయకులు, మున్సిపల్ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విద్యావంతం చేయాలని కోరారు.

## సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### 8వ వార్డు కౌన్సిలర్ దావల్ గారి గోపాల్ రెడ్డి.

**చేవెళ్ల ఫిబ్రవరి 22 (నినాదం):** చేవెళ్ల మున్సిపాలిటీ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రేపు చేవెళ్లలోని కెజీఆర్ గార్డెన్లో నిర్వహించనున్న సన్మాన కార్యక్రమ సభను విజయవంతం చేయాలని చేవెళ్ల మున్సిపాలిటీ 8వ వార్డు సభ్యులు దావల్ గారి గోపాల్ రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు సన్మాన సభ ఉంటుందని, ఈ సభలో చైర్పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారు శైలజాఆగిరెడ్డి, బక్క రెడ్డి మాధవియాదిరెడ్డి, సోలిపురం సుచితబల్వంత్ రెడ్డి, ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింహులు, కృష్ణ నాయక్ లకు సన్మాన



కార్యక్రమం ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, కార్యకర్తలు నాయకులు, మున్సిపల్ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు..

## కనకబండి సీతమ్మ మరణం సిపిఐకి తీరని లోటు.



### నివాళులర్పించిన బాగం, దండి, మౌలానా, కర్నాటి..

**పాలేరు ఫిబ్రవరి 22( నినాదం) :** నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు సతీమణి కనకబండి సీతమ్మ (80) శనివారం మధ్యాహ్నం 2-30 గంటలకు అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. ఆదివారం తమ స్వగ్రామం భైరవునిపల్లి లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పార్థివదేహాన్ని కి ఎర్రజెండా కప్పి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడారు. సీతమ్మ లేని లోటు సిపిఐ కి తీరని లోటని అన్నారు. ఆమె అందరి తో కలివిడిగా ఆప్యాయంగా ఉండేది అని కొనియాడారు. పార్టీ కార్యక్రమాల్లో, పలు పంచాయతీ విషయాలలో పను సూచనలు చేసేదని తెలిపారు. ఆమె మరణం బాధాకరమని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు గుండపనేని హరినాథ్, గుండపనేని చలపతిరావు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి, బాగం నరసింహారావు, పాల్తియ శ్రీనివాసరావు, పాలపాటి అశోక్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, ఆలేటి ఉమామహేష్ సహాయ కార్యదర్శిలు పార్టీ శ్రేణులు ఉన్నారు. అదే విధంగా సీతమ్మ కు వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించిన వారిలో. మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపుసల సీతారాములు,గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మాల్లిబాబు, కూరాకుల నాగభూషణం, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, నల్లని మల్లికార్జునరావు, వల్లాల రాధాకృష్ణ, కె.వి.రెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, యడ్ల తిరుపతిరావు, పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు, పగిడికత్తుల రామదాసు, సి.వై. పుల్లయ్య ఉన్నారు.

# మావో శకం ముగిసినట్లేనా..?

## లొంగిపోయిన మరో ఇద్దరు అగ్రనేతలు
## బడే చొక్కరావు మినహా అగ్రనేతలంతా జనంలోకి



దేవ్‌జీ..మల్లా రాజిరెడ్డిల లొంగుబాటు
కొనసాగిన నాలుగు
దశాబ్దాల సాయుధ పోరాటం
ఆపరేషన్ కగార్ గడువులోపే
టార్గెట్ కంప్లీట్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** నాలుగు దశాబ్దాలకు పైగా దేశంలో సాయుధ పోరాటం కొనసాగించిన మావోయిస్టు ఉద్యమం ఇక ముగిసినట్లేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత రెండేళ్లుగా చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో చోటు చేసుకుంటున్న పరిస్థితులు ఇందుకు కారణమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేతకు శ్రీకారం చుట్టగా పరిస్థితులు అనుకూలించకపోవడంతో అగ్రనేతలు వరుసగా జనజీవన స్రవంతిలో వస్తున్నారు. తాజాగా మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి, అగ్రనేత దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతితో పాటు పొలిట్ బ్యూరో మెంబర్ మల్లా రాజిరెడ్డి పోలీసుల ఎదుట లొంగిపోయారు.

**ఎస్ఐబీ ఎదుట లొంగిపోయిన అగ్రనేతలు...**

గత కొంతకాలంగా అజ్ఞాతంలో ఉంటూ ఉద్యమాన్ని నడిపిస్తున్న దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డిలు స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారుల ఎదుట లొంగిపోయినట్లుగా సమాచారం. గత నాలుగు రోజుల క్రితం తెలంగాణాలోకి వచ్చినట్లు సమాచారం అందుకున్న తెలంగాణ పోలీసులు సరిహద్దు జిల్లాలోని అడవులను జల్లెడ పట్టగా దేవ్‌జీ. మల్లా రాజిరెడ్డి ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులకు చిక్కినట్లు తెలిసింది. వీరిద్దరితో పాటు మరో 16 మంది కీలక మావోయిస్టులు సరెండర్ అయినట్లుగా సమాచారం.

**ఇద్దరు ఉమ్మడి జిల్లాకు చెందిన వారే...**

లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు ఇద్దరు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వారే. తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ జగిత్యాల జిల్లాకు చెందిన వారు కాగా మల్లారాజిరెడ్డి పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రుల్లపల్లి గ్రామానికి చెందిన వారు. ఇరువురు నాలుగు దశాబ్దాల క్రితమే అప్పటి పీపుల్స్‌వార్‌లో చేరారు.

జగిత్యాల జిల్లాకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ పగ్గాలు చేపట్టారు. కేంద్ర కమిటీ సెక్రటరీగా ఉంటూ దేశవ్యాప్తంగా పార్టీ వ్యూహాలను ఆయనే రచించేవారు. అటువంటి అగ్రనేత లొంగిపోవడం పార్టీ ఉనికిని దాదాపుగా తుడిచిపెట్టినట్టేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

**గడువులోపే టార్గెట్ కంప్లీట్...**

దేశ వ్యాప్తంగా మావోయిస్టుల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం మార్చి 31 వరకు గడువు విధించిన విషయం తెలిసిందే. ఆపరేషన్ కగార్‌లో భాగంగా ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు. హిడ్మా వంటి భీకర నేతలు ఎన్‌కౌంటర్లలో మరణించగా.. మల్లోజు వేణుగోపాల్, ఆశన్న వంటి వారు ఇప్పటికే లొంగిపోయారు. ఇక మరో అగ్రనేత గణపతి అనారోగ్యంతో విదేశాల్లో తలదాచుకోగా, ప్రస్తుతం గ్రేహౌండ్స్ దళాలు కేవలం బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కోసం వేట కొనసాగిస్తున్నాయి. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సాగిన తుపాకీ పోరాటం, వరుస ఎన్‌కౌంటర్లు, కీలక నేతల లొంగుబాట్లు, అనారోగ్య సమస్యలతో మావోయిస్టు పార్టీ తన ప్రభావాన్ని పూర్తిగా కోల్పోయింది. తాజాగా దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి వంటి వారు జనజీవన స్రవంతిలోకి రావడంతో సుదీర్ఘ పోరాట చరిత్ర ముగిసినట్లేనని బావిస్తున్నారు.

### నోరూరించే
## ఉసిరికాయ కూర..
### ఓసారి ఇలా ట్రై చేయండి..



**కావాల్సిన పదార్థాలు :**

20 ఉసిరికాయలు, ఒక చిన్న ఉల్లిపాయ, 4 పచ్చిమిర్చి , అర టీ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, ఒక టేబుల్ స్పూన్ కారం, అర టీ స్పూన్ పసుపు, నువ్వుల పొడి, తాలింపు గింజలు తీసుకోవాలి.

ముందుగా 20 ఉసిరికాయలను కడిగి శుభ్రం చేసుకుని దానిలో కొద్దిగా నీరు పోసి 10 నిమిషాలు బాగా ఉడికించి పక్కన పెట్టుకోవాలి

ఇక ఇప్పుడు స్టవ్ ఆన్ చేసి పాన్ పెట్టి దానిలో ఆయిల్ వేసి అది వేడయ్యాక ఎండుమిర్చి, కరివేపాకు, ఆవాల పొడి, జీలకర్ర, వెల్లుల్లి వేసి రంగు మారే వరకు బాగా వేయించాలి.

ఆ తర్వాత కట్ చేసిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి ముక్కలు , ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి దోరగా వేయించుకోవాలి.

ఆ మిశ్రమంలో ఉడికించిన ఉసిరికాయలు, అర టీ స్పూన్ పసుపు, ఉప్పు, కారం వేసి కలుపుకోవాలి. మూత పెట్టి మీడియం మంటపై పది నిమిషాలు పాటు స్టవ్ మీదే పెట్టండి. చివర్లో కొత్తిమీర చల్లుకుని దించుకోవాలి. అంతే వేడి వేడి ఉసిరికాయ కూర రెడీ

### ఎంత ప్రయత్నించినా
## బరువు తగ్గడం లేదా?
### ఐతే మీ ఆహారంలో వీటిని చేర్చుకోండి



బరువు తగ్గడానికి అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే.. మీరు తినే ఆహారం. ప్రతిదీ మీరు ఏమి తింటున్నారనే దానిపై ఆధారపడి ఉంటుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే ఆహారంలో కేలరీలు తక్కువగా ఉన్న ఆహారాలను చేర్చుకోవాలి.

ప్రస్తుత రోజుల్లో బరువు పెరగడం పెద్ద సమస్యగా మారింది. ప్రతి ఒక్కరూ బరువు తగ్గాలని కోరుకుంటారు. కానీ చాలా మంది ఏం చేసినా బరువు తగ్గడానికి బదులు మరింత పెరుగుతున్నట్లు ఫిర్యాదు చేస్తుంటారు.

అయితే చాలా సార్లు బరువు తగ్గే క్రమంలో కొన్ని తప్పులు జరుగుతాయి. దీంతో బరువు తగ్గడానికి బదులుగా బరువు పెరుగుతుంది. అందుకు కారణం చాలా మందికి రోజుకు ఎన్ని కేలరీలు తినాలో ఖచ్చితంగా తెలియకపోవడమే.

50 ఏళ్లు పైబడిన మహిళలు రోజుకు 1800 కేలరీలు తీసుకోవాలి. బరువు పెరగడంలో మీకు సమస్య ఉండకుండా ఉండటానికి మీరు కేలరీల తీసుకోవడం తగ్గించాలి. బరువు తగ్గడానికి మరో అతి ముఖ్యమైన విషయం తీసుకునే ఆహారం. ఎందుకంటే డైట్‌లో ఉన్న వారికి ప్రతి కెలరీ లెక్కే మరి!

తక్కువ కేలరీలు ఉన్న ఆహారాలు తినడం వల్ల బరువు పెరిగే అవకాశం చాలా తక్కువ. కాబట్టి బరువు పెరగకుండా ఉండటానికి వీలైనంత తక్కువ కేలరీలు తినడానికి ప్రయత్నించాలి. ఇలాంటి వారు యాపిల్, సెలరీ, పుచ్చకాయ, బెర్రీలు, టొమాటలో, కీర వంటి ఫైబర్, నీటి శాతం అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవాలి

## ఏ వయసు వారు
## ఎంత సేపు నడవాలో తెలుసా..?



5 - 12 ఏళ్ల వయస్సున్నవారు: పిల్లల ఎదుగుదలకు, శారీరక దృఢత్వానికి నడక చాలా అవసరం. ఈ వయసు పిల్లలు రోజుకు కనీసం 60 నిమిషాలు నడవాలి. కేవలం నడకే కాకుండా ఆటపాటల ద్వారా కూడా ఈ సమయాన్ని పూర్తి చేయవచ్చు.

13 - 19 ఏళ్లు: చదువుల ఒత్తిడి, మానసిక ఆందోళనలను తగ్గించుకోవడానికి టీనేజర్లకు నడక మేలు చేస్తుంది. వీరు రోజుకు 45 నుండి 60 నిమిషాల పాటు చురుగ్గా నడవడం వల్ల బరువు నియంత్రణలో ఉండటమే కాకుండా, ఏకాగ్రత కూడా పెరుగుతుంది.

20 - 40 ఏళ్లు: ఉద్యోగ బాధ్యతల్లో బిజీగా ఉండే ఈ వయసు వారు ప్రతిరోజూ 30 నుండి 45 నిమిషాలు మితమైన వేగంతో నడవాలి. దీనివల్ల రక్తపోటు తగ్గడం, కండరాల బలం పెరుగడంతో పాటు రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది.

60 ఏళ్ల లోపు వారు: వయసు పెరిగే కొద్దీ వచ్చే కీళ్ల నొప్పులు, మతిమరుపు వంటి సమస్యలను నడకతో చెక్ పెట్టవచ్చు. రోజుకు 30 నుండి 40 నిమిషాలు నడవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.



60 - 75 ఏళ్లు: ఈ వయసులో శరీరాన్ని అతిగా శ్రమ పెట్టకూడదు. సమతుల్యత కోల్పోకుండా ఉండటానికి రోజుకు 20 నుండి 30 నిమిషాలు మితమైన వేగంతో నడిస్తే సరిపోతుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

75 ఏళ్లు పైబడిన వారు: వృద్ధాప్యంలో కదలికలు మందగించడం సహజం. అయితే పడిపోయే ప్రమాదాన్ని తగ్గించడానికి,



మానసిక ఉల్లాసం కోసం రోజుకు 15 నుండి 20 నిమిషాలు నడవడం మంచిది. కాగా మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, ఏదైనా కొత్త వ్యాయామం ప్రారంభించే ముందు ఒకసారి వైద్యుని సంప్రదించడం ఉత్తమం.

### నోరూరించే గోంగూర
## ఎండు చేపల కూర..
### ఇలా వండి తింటే.. గిన్నె కూడా వదలరు



**కావాల్సిన పదార్థాలు :**

200 గ్రాములు ఎండు చేపలు, రెండు కప్పులు గోంగూర , రెండు పెద్ద ఉల్లిపాయలు, 4 పచ్చిమిర్చి, రెండు టేబుల్ స్పూన్స్ కారం, అర టీ స్పూన్ పసుపు, ఒక టీ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, 5 టేబుల్ స్పూన్స్ నూనె, పోపు, రుచికి సరిపడినంత ఉప్పును తీసుకోవాలి.



ముందుగా ఎండు చేపలను తీసుకుని ఉప్పు, పసుపుతో బాగా శుభ్రపరచుకోవాలి. వేడి నీటిలో 5 నిమిషాల పాటు నానబెట్టి పక్కన పెట్టుకోండి.

స్టవ్ వెలిగించి దానిలో ఆయిల్ వేసి అది వేడయ్యాక గోంగూర ఆకులు, పచ్చిమిర్చి ముక్కలు వేసుకుని బాగా ఉడికించి రోట్లో కచ్చా పచ్చాగా దంచి పక్కన పెట్టుకోవాలి.

ఇప్పుడు అదే పాన్ లో ఆయిల్ వేసి పోపు గింజలు, కరివేపాకు ఆకులు, ఉల్లిపాయలు ముక్కలు , కట్ చేసిన పచ్చిమిర్చి, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ బాగా వేయించాలి.



ఆ తర్వాత ముందు క్లీన్ చేసిన ఎండు చేపలను ఈ మిశ్రమంలో వేసి పది నిమిషాల పాటు అలాగే నూనెలో మగ్గనివ్వాలి. గోంగూర పచ్చి వాసన పోయాక , రెండు టేబుల్ స్పూన్స్ కారం, అర టీ స్పూన్ పసుపు వేసి స్టవ్ మీదే కొద్దీ సేపు ఉంచండి. చివర్లో కొత్తిమీర వేసి దించేయండి. అంతే, వేడి వేడి గోంగూర ఎండు చేపల కూర రెడీ

### బంగారం ధరలపై బిగ్ బాంబ్..
## త్వరలో రూ.2 లక్షల మార్క్..?
### షాకింగ్ రీజన్ ఇదే..






బంగారం ధరలపై పెద్ద షాకింగ్ న్యూస్ ఒకటి వెలువడింది. అదేంటంటే.. బంగారం ధరలు రూ.2 లక్షలకు చేరుకునే అవకాశం భవిష్యత్తులో ఉందంట. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న విషయం తెలిసిందే.

ఇరు దేశాల మధ్య శాంతికి చర్చలు జరుగుతున్నా.. ఇంకా చల్లబడటం లేదు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా పెరుగుతున్నాయి. దీని ప్రభావంతో గత వారంలో బంగారం ధరలు పెరగ్గా.. ఈ వారంలో కూడా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. ఇదే కొనసాగితే బంగారం ధరలు రూ.2 లక్షల మార్క్‌కు చేరుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు.

ఈ ఏడాదిలో రూ.2 లక్షల మార్క్..?

గత నెలలో గోల్డ్ రూ.1.90 లక్షల మార్క్‌కు చేరుకుని ఆల్ టైం రికార్డ్ నమోదు చేయగా.. ఆ తర్వాత దిగుతూ వచ్చాయి. ప్రస్తుతం రూ.1.60 లక్షల వద్ద ఊగిసలాడుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే రానున్న కొద్ది నెలల్లో గోల్డ్ రేట్లు పెరగొచ్చని విశ్లేషిస్తున్నారు. ఇక ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై ఇంకా స్పష్టత రాలేదు. వడ్డీ రేట్లను తగ్గిస్తుందా.. లేదా పెంచుతుందా అనేది క్లారిటీ రాలేదు. చాలాకాలంగా దీని గురించి పెట్టుబడిదారులు ఎదురుచూస్తున్నారు. ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లలో కొత విధించవచ్చనే వస్తున్నాయి. ఇదే జరిగితే బంగారం ధరలు భగ్గుమంటాయి. ఎందుకంటే వడ్డీ తగ్గించడం వల్ల పెట్టుబడులపై వచ్చే ఆదాయం తగ్గుతుంది. దీని వల్ల బంగారంలో పెట్టుబడులు పెడతారు.

ఈ రెండే కీలకం

అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు, వడ్డీ రేట్లలో కోత జరిగితే మాత్రం గోల్డ్ రేట్లు రూ.2 లక్షల మార్క్‌కు చేరుకునే అవకాశముందని చెబుతున్నారు. అయితే వీటికి సంబంధించి స్పష్టమైన నిర్ణయాలు వచ్చేంతవరకు ధరలు ఇలాగే కొనసాగే అవకాశముందని అంటున్నారు. దీంతో బంగారం ధరలపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. 2025 నుంచి గోల్డ్, వెండి ధరలు పెరుగుతూ వస్తోన్నాయి. గత నెలలో జీవితకాలపు గరిష్ట స్థాయిని తాకగా.. ప్రస్తుతం నిలకడగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాదిలో ఇంకెంత పెరుగుతాయనేది దానిపై పెట్టుబడిదారులు, సామాన్య ప్రజల్లో ఆసక్తి నెలకొంది. మరి నిజంగానే గోల్డ్ రూ.2 లక్షల మార్క్‌కు చేరుకుంటుందా.. లేక తగ్గుతుందా అనేది వేచి చూడాలి.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్..
## చర్చలు రీషెడ్యూల్..




భారత్, అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి చట్టబద్ధంగా తుది రూపును ఖరారు చేసేందుకు సోమవారం నుంచి ఇరు దేశాల అధికారుల మధ్య జరగాల్సిన చర్చలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీంకోర్టు ఇటీవల తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే.

భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌కు సంబంధించి సోమవారం నుంచి మూడు రోజుల పాటు వాషింగ్టన్‌లో ఇరు దేశాల ప్రతినిధులు సమావేశం కావాల్సి ఉంది. అయితే అమెరికా సుప్రీం తీర్పు నేపథ్యంలో ఈ చర్చలు వాయిదా పడ్డాయి. ఇరు దేశాలకు అనుకూలమైన తేదీలలో చర్చలు తిరిగి నిర్వహించనున్నట్లు విదేశాంగ శాఖ పేర్కొంది. అయితే ఈ ప్రకటనను కేంద్ర ప్రభుత్వం ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు .

చాలా ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ సుంకాలు విధించిన సంగతి తెలిసిందే . భారత్ మీద కూడా 50 శాతం సుంకాలు విధించారు. అయితే మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదరడంతో ఆ సుంకాలు 50 నుంచి 18 శాతానికి తగ్గాయి. అమెరికా సుప్రీంకోర్టులో వ్యతిరేక తీర్పు రావడంతో ఆ సుంకాలు పది శాతానికి దిగి వచ్చాయి. కాగా, సుప్రీం తీర్పుపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తీర్పు వచ్చిన కొన్ని గంటల్లోనే ప్రపంచదేశాలపై సుంకాలను పది శాతానికి తగ్గించిన ట్రంప్.. తాజాగా వాటిని 15 శాతానికి పెంచారు.

## ఎన్ఎండీసీ, వేల్ ఎస్‌ఏతో అదానీ గంగవరం పోర్ట్ ఒప్పందం



**హైదరాబాద్:** ప్రభుత్వ రంగానికి చెందిన ఎన్ఎండీసీ, బ్రెజిల్ కంపెనీ వేల్ ఎస్‌ఏతో అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఏపీసెజ్) లిమిటెడ్ అనుబంధ విభాగమైన అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ (ఏజీపీఎల్) వ్యూహాత్మక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఢిల్లీలో శనివారం జరిగిన ఇండియా-బ్రెజిల్ బిజినెస్ ఫోరమ్ సమ్మిట్‌లో బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వా, భారత వాణిజ్య పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా మూడు సంస్థలు కలిసి ఆంర్మర?ధప్రదేశ్‌లోని గంగవరం పోర్టులో ముడి ఇనుము (ఐరన్ ఓర్) బ్లెండింగ్ యూనిట్‌తో పాటు ఇందుకోసం ప్రత్యేకంగా ఓ సెజ్‌ను ఏర్పాటు చేయనున్నాయి.

## అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం



**వికారాబాద్, ఫిబ్రవరి 22(నినాదం):** వికారాబాద్ జిల్లా పరిధిలోని మోమిన్ పేట మండలం, అమ్రాది కలాన్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పై దాడి చేసి ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం పై దాడి చేయడం అంటే రాజ్యాంగం పై దాడి చేయడమే. కొంతమంది ఉన్మాద భావజాలం కలిగిన వాళ్లు ఈ పిరికిపంద చర్యకు పాల్పడ్డారని అన్నారు. దాడులు చేసినంత మాత్రాన అంబేద్కర్ ఆలోచన విధానం ఆగదని ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీలు అన్ని రంగాలలో భాగస్వాములు కావడానికి అంబేద్కర్ కారకులని అలాంటి మహనీయుడు పై విషం చిమడం సరైనది కాదన్నారు. ఈ దేశానికి అంబేద్కర్ ఆలోచన విధానమే శరణ్యం. కాబట్టి విగ్రహం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## మంచిరేవులలో వైభవంగా మల్లన్న జాతర



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 22 (నినాదం):** మంచిరేవులలో వైభవంగా మల్లన్న జాతర బిఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి మంచిరేవుల గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి జాతర వేడుకల్లో పాల్గొన్నారు. ఆదివారం మంచిరేవుల లో శ్రీ మల్లన్న స్వామి జాతర ఉత్సవాల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. నార్సింగి బిఆర్ఎస్ అధ్యక్షుడు కె. విష్ణువర్ధన్ రెడ్డితో పాటు ఈ వేడుకలు బ్రహ్మాండంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు సంస్కృతికి ప్రతీకలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ మల్లన్న స్వామిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో జాతరను అత్యంత భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముక్తార్,రాజు యాదవ్, గణేష్ రెడ్డి,రవి యాదవ్, గణేష్, శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్,చిరంజీవి,కార్తీక్, గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేటినుండి ప్రజావాణి కార్యక్రమం యధాతధం



**వికారాబాద్, ఫిబ్రవరి 22(నినాదం):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడించారు. సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23న సోమవారం నుండి జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, ధ రఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

## స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి

### మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 22 (నినాదం):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆదివారం అసోసియేషన్ సభ్యులతో కలిసి స్థానిక మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ సమావేశంను ఏర్పాటు చేశారు. కాలనీ వాసులు పెండింగ్ లో ఉన్న రోడ్లు డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వై ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లి తన ద్రుష్టి కి వచ్చిన సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం జవహర్ నగర్ సొసైటీలో యోగా స్టార్ట్ చేసి 1 ఇయర్ కంప్లీట్ ఐన సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ముత్యం రెడ్డి, జాన్, కాశి రెడ్డి, వై బి ఆర్ కె ప్రసాద్, పద్మావతి, మల్లేష్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వోన్నతమైనది భారత రాజ్యాంగం

### ప్రతిఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి

### అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మిద్దాం

### జవహర్‌నగర్ వ్యవస్థాపకులు నరసింహ గౌడ్





**జవహర్‌నగర్, ఫిబ్రవరి 22 (నినాదం):** భారత రాజ్యాంగం సర్వోన్నత మైనదని భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, తద్వారా అంబేద్కర్ కలలుగన్న సమ సమాజాన్ని నిర్మించవచ్చునని జవహర్ నగర్ వ్యవస్థాపకులు రావల్ కోల్ నరసింహ గౌడ్ అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ బాలాజీ నగర్ లోని మహనీయుల విగ్రహాల వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి మహంకాళి బిక్షు ఆధ్వర్యంలో 80వ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ వ్యవస్థాపకులు ప్రముఖ నాయకులు రావల్ కోల్ నరసింహ గౌడ్ హాజరై మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి వందనం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగం సర్వోన్నతమైనదని ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించి అంబేద్కర్ కలలుగన్న సమ సమాజాన్ని నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు. జవహర్ నగర్ లోని ప్రజలు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మన దేశాన్ని మనమే పాలించుకుంటున్నామని పైకి గొప్పలు చెబుతున్నాము కానీ పేదలు పేదలుగానే జీవిస్తున్నారన్నారు. అంబేద్కర్ మహనీయుడు సామాజిక వివక్షత కనుమరుగు కావాలంటే సామాజిక న్యాయం సరిగా జరగాలన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు మనదేశంలో పరిస్థితులకు అనుగుణంగా అమలు కావాలన్నారు. నివాస హక్కు, కనీస వేతనాల చట్టం, సమాచార హక్కు, ఉపాధి హామీ చట్టం, బాల కార్మిక నిర్మూలన వ్యవస్థ, తదితర హక్కుల్ని సరిగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొయ్యాడ వెంకటేష్, బిర్రు యాక స్వామి, కొమ్ము ఇలా కాంత్, ఆనంద ప్రకాష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలి





### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 – జీడిమెట్ల డివిజన్ దుర్గా ఎస్టేట్స్‌లో ఎం.పరమేశ్వర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "ఎస్ ఫార్మసీ" ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఉద్యోగాన్వేషణ చేయకుండా స్వయం ఉపాధి వైపు దృష్టి సారించి వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలన్నారు. సుచిత్ర పరిసర ప్రాంతవాసులకు సమీపంలో ఉన్న "ఎస్ ఫార్మసీ" అందుబాటులో ధరల్లో నాణ్యమైన మందులను అందిస్తూ మంచి పేరు గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వంశీకృష్ణ మహంజీగారి, దోమకుంట శ్రీనివాస్, ఎం.వంశీమోహన్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, సమ్మయ్య నేత, కుంటి మల్లేష్, నదీమ్ రాయ్, బాల మల్లేష్, కాలే గణేష్, జయం చారి, చంద్ర శేఖర్ రెడ్డి, రాజు యాదవ్, జలిగం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు.. గరీబోళ్లకు అపర సంజీవిని నిలయాలు

### 100 మందికి కంటి వైద్య పరీక్షలు

### సంఘ సేవకుడు బూడిద వెంకటేష్



**జవహర్‌నగర్, ఫిబ్రవరి 22 (నినాదం):** ఉచిత వైద్య శిబిరాలు.... గరీబోళ్లకు అపర సంజీవని నిలయాలుగా నిలుస్తున్నాయని, మానవాళికి కంటిచూపు అత్యంత సున్నితమైనదని సంఘ సేవకుడు మదర్ తెరిసా కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జవహర్ నగర్ లోని మదర్ తెరిసా కాలనీలో విన్ విజన్ హాస్పిటల్, ఎం ఎం ఫౌండేషన్, బాలవికాస ఆధ్వర్యంలో వెంకటేష్ సమక్షంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో ప్రజలు ఆరోగ్యం పై దృష్టి సారించాలని ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని అన్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానమని సర్వ ఇంద్రియాలకు నయనాలే ప్రధాన అవయవాలని ఆ నయనాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మన శరీరంలో సున్నితమైన అవయవం కనులేనని, కంటి ఆరోగ్య రక్షణకు ప్రతి ఒక్కరు తగిన సూచనలు పాటించాలన్నారు. అనంతరం వందమందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శివ నారాయణ, నరేష్, స్రవంతి, హేమవతి, వసంత, వినోద, రవి, మంజుల, చంద్రకళ, నాగమణి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 22 (నినాదం):** వినాయక నగర్ డివిజన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పక్కన ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం లో ఆదివారం నిర్వహించిన ధ్వజ స్తంభ పూజా కార్యక్రమంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్, పిట్టల శ్రీనివాస్, గుండా నిరంజన్, బి కె శ్రీనివాస్, వినోద్ యాదవ్, పిట్టల నాగరాజు, సంపత్ గౌడ్, సయ్యద్ భాయ్, ఎస్ ఆర్ ప్రసాద్, రాం దాస్ సంతోష్, ఇస్తారి పాల్గొన్నారు.

## ఏఐ సమ్మిట్‌ను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. సదానంద్ రెడ్డి



**వికారాబాద్, ఫిబ్రవరి 22(నినాదం):** అంతర్జాతీయ ఎఐ సమిట్ వద్ద దేశ ప్రతిష్ట దిగజార్చిన యూత్ కాంగ్రెస్ నాయకులని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. సదానంద్ రెడ్డి అన్నారు. ఇటీవల దేశ రాజధానిలో జరిగిన ఎఐ సమ్మిట్ ను యూత్ కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యని ఆయన తెలిపారు. అంతర్జాతీయ ఎఐ సమిట్ వద్ద దేశ ప్రతిష్టను యూత్ కాంగ్రెస్ నాయకులు దిగజార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎఐ టెక్నాలజీ ప్రాధ్యానతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఎఐ టెక్నాలజీలో విప్లవాత్మకంగా అభివృద్ధి చేయడానికి అధిక నిధులు కేటాయించిందన్నారు. ఢిల్లీలో జరిగిన ఎఐ సమ్మిట్ కు 100 దేశాలకు పైగా ప్రతినిధులు, ప్రధాన మంత్రులు, ఎఐ రంగానికి చెందిన నిపుణులు హాజరు అయ్యారని తెలిపారు. భారత దేశం రూపొందించిన ఎఐ విజయాలను ఈ సమ్మిట్ లో ప్రదర్శించారని చెప్పారు. ఎఐ టెక్నాలజీ ఫలితంగానే ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతుండగా అన్ని భాషలలో అనువాదమైందని తెలిపారు. 2047 వరకు భారత దేశం అగ్ర రాజ్యంగా ఎదగడానికి చేసే ప్రయత్నంలో భాగంగా ఎఐ టెక్నాలజీ, ఐటి రంగం, ఎయిర్ అండ్ స్పెస్ టెక్నాలజీ, మెడిసన్ టెక్నాలజీలను కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ రంగాలలో భారత దేశాన్ని అగ్ర రాజ్యం చేయడానికి ఇలాంటి సమ్మిట్లను నిర్వహిస్తున్న సంగతి మనందరికీ తెలుసని చెప్పారు. భారత దేశంతో ఇతర దేశాలు సఖ్యతగా ఉండాలన్న ఆలోచన కు వచ్చిన సమయంలో భారత మండపంలో జరిగిన ఎఐ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన అర్ధ నగ్న ప్రదర్శన అంతర్జాతీయ స్థాయి లో కించపరిచే విధంగా ఉందన్నారు. భారత దేశాన్ని టెక్నాలజీ రంగంలోనే కాకుండా అట్టడుగు స్థాయి వ్యక్తుల మౌళిక వసతులైన ప్రతి పేద వానికి ఇల్లు, మరుగు దొడ్డి, ప్రతి ఇంటికి నల్ల ద్వారా నీరు, ప్రతి పేద వాడికి ఆరోగ్య భీమా కార్డులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. 70 ఏండ్లు దాటినా ప్రతి వ్యక్తి కి ఉచిత వైద్యం, అసంఘటిత కార్మికుల పెన్షన్, ప్రతి ఒక్కరికి బ్యాంక్ ఖాతా తద్వారా అందరికి ఇన్సూరెన్స్ పథకాలు అందుతున్నాయని చెప్పారు. ప్రతి గ్రామంలో వీధి దీపాలు, రోడ్లు, పల్లె ప్రకృతి వానలు తదితర అభివృద్ధి పనులను మోడీ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తుందన్నారు. విబి జీ రామ్ జీ పథకం ద్వారా గ్రామీణ మౌళిక వసతుల కల్పనకు గ్రామ పంచాయతీ కే అధికారం ఇచ్చినట్లు తెలిపారు. దేశ అభివృద్ధి తోపాటు సామాన్య ప్రజలకు మేలు జరిగేలా పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ పార్టీలకు అతీతంగా మద్దతు తెలుపాలని ఆయన కోరారు.

# రేణుక ఎల్లమ్మ దయ భక్తులందరిపై ఉండాలి





### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజుల రామారం డివిజన్ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర, కళ్యాణోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కృపా కటాక్షాలు భక్తులందరిపై ఉండాలన్నారు.

**మల్లన్న ప్రజలందరినీ సల్లంగా చూడు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

గాజుల రామారం డివిజన్ మెట్ కాని గూడ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు నిర్వహించిన జాతర కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ మల్లన్న దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం

### పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలోని మెట్టుకానిగూడలో నిర్వహించిన మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నర్సారెడ్డి భూపతి రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన అనంతరం స్వామి వారి దర్శనం చేసుకొని, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### రేణుక ఎల్లమ్మ మల్లన్న జాతర

## వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ, మల్లన్న జాతర మహోత్సవాలు– భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీజేపీ నాయకులు మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జె.కె. శేఖర్ యాదవ్, కూన రాఘవేంద్ర గౌడ్, రావుల పృథ్వి పాల్గొని అమ్మవారికి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై ఆ దేవుళ్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వారితో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రధానంగా అంజలి యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, భరత్ కుమార్, సందీప్, ముత్యంపాగా నర్సింగ్ రావు, యాదగిరి, సత్యనారాయణ, మంజునాథ్ తదితరులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాలుపంచుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం):** బిజెపి సీనియర్ నాయకులు, గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆదివారం పలు ప్రాంతాలలో జరిగిన పలు వివాహ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు బిజెపి నాయకులు, ముఖ్య అనుచరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రావుల పృథ్వి,శ్రీనివాస్ రెడ్డి, మంజునాథ్, ఇతర బిజెపి కార్యకర్తలు.కుటుంబ సభ్యులతో ముచ్చటించి, వారి యోగక్షేమాలను రావుల శేషగిరి అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ ప్రజలతో తమకున్న అనుబంధాన్ని చాటుకున్నారు.

## బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి అక్రమ అరెస్టును ఖండించిన పోతగాని గోపాల్ గౌడ్



**కాప్రా, ఫిబ్రవరి 22 (నినాదం) :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని బిజెపి పార్టీ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఖండించారు. నాచారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి బాన్సువాడలో జరుగుతున్న ఘర్షణలను సందర్శించడానికి వెళ్లనున్న బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావును గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు

### సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ



**అల్వాల్, ఫిబ్రవరి 22 (నినాదం):** మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డిని బోయినపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తమ తమ ప్రాంతాల సమస్యలను వినతిపత్రాల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా నాయకులు ముఖ్యంగా ఈ క్రింది సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్ హెచ్ ఆర్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ మరియు త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలి. ఓం శ్రీ సాయి నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి. శివనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి. భాను ఎంక్లేవ్ రెసిడెన్స్ సొసైటీలో సీసీ రోడ్డు వేయడం తో పాటు డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మించాలి. మచ్చ బొల్లారం డివిజన్ హిందూ స్మశానవాటికలో చెత్త డంపింగ్ నిలిపివేసి పవిత్ర స్థలాన్ని పరిరక్షించాలని విజ్ఞప్తి . వెంకటాపురం డివిజన్ శివనగర్ కాలనీలో శివాలయం మీదుగా వెళ్తున్న విద్యుత్ వైర్లను మార్చాలి, ఆ ప్రాంతంలో యువత గంజాయికి అలవాటు పడి అసభ్యంగా ప్రవర్తిస్తున్న నేపథ్యంలో పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చి క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించాలి. మచ్చ బొల్లారం డివిజన్ మారుతి నగర్ హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీలో విద్యుత్ కనెక్షన్లను సింగిల్ ఫేస్ నుండి త్రీఫేస్‌గా మార్చాలని, డ్రైనేజీ వ్యవస్థను వెలుగు పర్చాలి. వెంకటాపురం అంబేద్కర్ సంఘ సభ్యులు అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేయాలని మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి 50వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 9వ తేదీన రాంపల్లి దాయరా గ్రామంలో నిర్వహించనున్న టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌కు హాజరుకావాలని వినతిపత్రం అందజేశారు. సమస్యలను ఓర్పుతో విన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు మౌలిక వసతులు అందించడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేంపేట్‌లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



**మెట్ పల్లి ఫిబ్రవరి 22 ( నినాదం) :** వేంపేట్ గ్రామాలలో దోమల సమస్యను నివారించేందుకు ఆదివారం డ్రైనేజీలలో దోమల మందు పిచికారీ చేశారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ సర్పంచ్ గోరుమం తుల ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పిచికారీ కార్యక్రమం నిర్వహించారు. వార్డు సభ్యులు జెల్ల శ్రీనివాస్ యాదవ్, బక్కి సోని కళ్యాణ్, గోరుమంతుల రఘు, ఏఎంసీ డైరెక్టర్ పల్లి శేఖర్ గౌడ్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. దోమల నియంత్రణకు పాలకవర్గం తీసుకున్న చర్యలను గ్రామస్తులు అభినందించారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

## దేశం గర్వించదగ్గ వ్యక్తి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

**యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జాద్ మొహమ్మద్**

**ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు**



**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం) :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఆదివారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మొహమ్మద్ దౌలత్ పాషా ఆధ్వర్యంలో పూలదండ వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జాద్ మొహమ్మద్ మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అతి చిన్న వయసులో బాధ్యతలు చేపట్టి తనదైన శైలిలో స్వాతంత్ర ఉద్యమాన్ని ఉధృత పరచిన గొప్ప వ్యక్తి ఆజాద్ అని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా నెహ్రూ క్యాబినెట్లో అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఎందరికో ఆదర్శంగా నిలిచారని దేశం ఈరోజు ఇంత అభివృద్ధిలో ఉందంటే నాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ వేసిన బీజమే అని గర్వంగా చెప్పుకోవచ్చు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం, యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాతకాల రమేష్, ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి అజ్మత్, స్టార్ రఫీ, అయ్యూబ్, పాషా, సల్లు బాబా, అష్రఫ్, హాజీ, రషీద్, జావీద్, అహ్మద్, ఫాకురుద్దీన్, గఫ్ఫార్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మేయర్‌గా కోలగని శ్రీనివాస్ బాధ్యతల స్వీకారం

**రూ.49 లక్షల అభివృద్ధి పనులకు తొలి సంతకం చేసిన మేయర్**

**శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు**



**కరీంనగర్, ఫిబ్రవరి 22(నినాదం) :** కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్‌గా కోలగని శ్రీని వాస్ ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉప మేయర్ సునీల్ రావు, నగరపాలక సంస్థ కమిషనర్, కార్పొరేటర్లు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి అవసరాల కోసం రూ.49 లక్షల అభివృద్ధి పనులకు సంబంధించిన దస్త్రంపై తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, పార్టీ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీపై విశ్వాసంతో నగర పాలన బాధ్యతలను అప్పగించిన నగర ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్ల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పౌరులకు మౌలిక వసతులు, సేవలు వేగవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కరీంనగర్‌ను ఆదర్శవంతమైన, సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతానని మేయర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో డ్యూపుటి మేయర్ సునీల్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి నిర్వహణ

**విద్యా సంస్కరణలకు దిక్సూచి అయినమహానేతకు నేతల నివాళి**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఎం.డి. తాజుద్దీన్**



**కరీంనగర్, ఫిబ్రవరి 22 :** మాజీ కేంద్ర విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలా నా అబుల్ కలాం అజాద్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, బొమ్మకల్ బైపాస్ వద్ద ఉన్న ఆయన విగ్రహం వద్ద ఘనంగా నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఎం.డి. తాజుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై, పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి అబుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బొమ్మకల్ బైపాస్ ఫ్లైఓవర్ సమీపంలోని విగ్రహం వద్ద నగర మైనారిటీ విభాగం అధ్యక్షుడు అహ్మద్ అలీ, మాజీ మండల పరిషత్ భూసంస్కరణ కమిటీ సభ్యుడు పాషా ఆధ్వర్యంలో మరో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఎ. మోసిన్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సిరాజ్ హుస్సేన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, స్వాతంత్ర్యం అనంతరం దేశపు తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి అనేక విద్యా సంస్కరణలు అమలు చేశారని పేర్కొన్నారు. దేశంలో నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయడంతో పాటు విశ్వవిద్యాలయ మంజూరి సంఘం, భారతీయ సాంకేతిక విద్యాసంస్థలు, ఆల్ ఇండియా వైద్య విజ్ఞాన సంస్థ వంటి ప్రఖ్యాత విద్యాసంస్థల స్థాపనకు మార్గదర్శకుడిగా నిలిచారని గుర్తుచేశారు. రెండు పర్యాయాలు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సేవలందించిన ఆయన దేశాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా పొనగంటి సాత్విక్ పటేల్ జన్మదిన వేడుకలు

**సేవే పరమావధిగా సాగుతున్న సాత్విక్**

**వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్ల నిర్మాణం**

**యువ నాయకుడిని అభినందించిన పలువురు ప్రముఖులు**





**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన పొన్నగంటి సాత్విక్ పటేల్ జన్మదిన వేడుకలు ఆదివారం శ్రీ సత్యసాయి వికలాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సేవే పరమావధిగా పిఎస్కే ఫౌండేషన్ స్థాపించి ఎంతో మంది నిరుపేదల ఆకలి తీరుస్తూ అన్న అంటే నేను ఉన్నాను అంటూ తండ్రి బాటలో పయనిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్న యువ నేత సాత్విక్ పటేల్ జన్మదిన సందర్భంగా శ్రీ సత్యసాయి వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్లను నిర్మించి బహుకరించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి వికలాంగుల పాఠశాల నిర్వాహకుడు సూత్రం బుచ్చి రాములు సాత్విక్ పటేల్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం పిఎస్కే ఫౌండేషన్ చైర్మన్ పొన్నగంటి సంపత్ మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న వారిని చూస్తే సహాయం చేయాలని గుణం తన కుమారుడికి రావడం సంతోషంగా ఉందని అతని ఆశయాలను కొనసాగించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పదిమందికి సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో సాత్విక్ చేసే కార్యక్రమాలకు అండగా ఉంటానని తెలిపారు.

**నాన్న ఆశయాలను కొనసాగిస్తా...సాత్విక్ పటేల్**

ఈ సందర్భంగా సాత్విక్ పటేల్ మాట్లాడుతూ, నిరుపేదలకు సేవ చేసే విషయంలో నాన్న చేస్తున్న కార్యక్రమాలను కొనసాగిస్తానని ఆయన అడుగు జాడల్లోనే నడుస్తూ ముందుకు వెళ్తానని సాత్విక్ తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా శ్రీ సత్య సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో గల విద్యార్థుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో పిఎస్కే ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను ఉధృతం చేస్తానని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే పిఎస్కే ఫౌండేషన్ లక్ష్యమని సాత్విక్ తెలిపారు.

## ఆబాది జమ్మికుంటలో గుప్త నిధుల కోసం తవ్వకాలు



భయాందోళనలకు గురవుతున్న స్థానిక ప్రజలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గుప్త నిధుల కోసం తవ్వకాలను చేపట్టారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత వారం రోజుల నుండి స్థానిక వ్యక్తి సహాయంతో వేరే జిల్లాల నుండి కోయ పూజారులను, ముస్లిం గురువులను, తీసుకొచ్చి వారం రోజుల నుండి తవ్వకాలను స్థానిక మహబూబ్ అలీ పట్టా భూమిలో అక్రమంగా గుప్త నిధుల కోసం శనివారం రోజున అర్ధరాత్రి తవ్వుతుండగా ఏమో శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికంగా ఉండే ప్రజలు వచ్చేసరికి ఆ భూమిలో మంటలు పెట్టినట్టు వ్యక్తులు గమనించి వారి దగ్గరికి వెళ్లి ప్రశ్నించగా స్థానిక మాజీ ప్రజా ప్రతినిధి సహకారంతో తవ్వకాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇలాంటి ఘటనలో ఈ ప్రాంతంలో ఏనాడు జరగలేదు. గుప్త నిధుల కోసం వచ్చిన పూజాలను చూసి వారు చేసిన పూజలను చూసి స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు వెంటనే ప్రభుత్వ అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న మాజీ ప్రజాప్రతినిధిపై వేరే జిల్లా నుండి ఇక్కడికి వచ్చి తవ్వకాలు చేపట్టిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం) :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందా డు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన పిట్టల కనకయ్య(70) అనే యువకుడు తన బంధువు బోళ్ళ చంద్రమౌళితో కలిసి జమ్మికుంట మండలం లోని బిజిగిరి షరీఫ్ గ్రామంలో ఓ కార్యక్రమానికి హాజర య్యారు. ద్విచక్ర వాహనంపై తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో తనుగుల క్రాస్ రోడ్డు వద్ద చెట్టుకు ఢీకొనడంతో కనుకయ్య అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి గాయా లయ్యాయి. మృతునికి ముగ్గురు ఆడపిల్లలు భార్య ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## అయ్యప్ప సేవకుడు "సిరిమల్లె" కు దక్కిన అరుదైన గౌరవం

**తెలంగాణ అయ్యప్ప సేవర్థి ఐక్యవేదిక ఉపాధ్యక్షులుగా జయేందర్**



**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం) :** జమ్మికుంట పట్టణానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తుడు సిరిమల్లె జయేందర్ గురుస్వామికి అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ అయ్యప్ప సేవార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆయనను రాష్ట్ర అధ్యక్షులు వాకాటి భాస్కరరావు నియమించారు. జయేందర్ సేవలను గుర్తించి ఉపాధ్యక్షులు గా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. 2026-2028 రెండు సంవత్సరాల కాలానికి గాను రెండవసారి ఉపాధ్యక్ష పదవి వరించడం పట్ల జమ్మికుంట అయ్యప్ప స్వాములు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం అయ్యప్ప దేవాలయంలో స్వామి ఎదుట ప్రమాణ స్వీకారం చేశారు. అయ్యప్ప సమాజం విస్తరింప చేయడానికి శబరిమల వెళ్లే భక్తుల సౌకర్యాల నిమిత్తం కేరళ ప్రభుత్వానికి మరియు శబరిమల దేవస్థానం వారికి పలు సమస్యలపై విన్నవించి కొన్నింటిని పరిష్కరింప చేయించడంలో ఐక్యవేదిక ముందు నిలిచింది. ఇకముందు పలు ఆధ్యాత్మిక సామాజిక కార్యక్రమాలను మరింత విస్తరించడానికి కార్యాచరణ రూపొందించినట్లు జయేందర్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మామిడాల మనోహర్, ఇమ్మడి భాస్కర్, రాజేంద్రప్రసాద్, ప్రతాపరెడ్డి, జగదీశ్వర్, దామోదర్, వెంకట్ రెడ్డి, మురళి, శివ తదితరులు పాల్గొని జయేందర్ స్వామి ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపినారు

## మైనార్టీలపై బీఆర్ఎస్ కపట ప్రేమ..

**కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ఎండి ఇమ్రాన్**



**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం) :** ముస్లింల పట్ల ప్రేమ ఉందని చెప్పుకునే హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లకు నిజంగా మైనార్టీలపై చిత్తశుద్ధి ఉంటే సిరిసి ల్లలో మున్సిపల్ చైర్మన్ లేదా వైస్ చైర్మన్ పదవులు మైనా ర్టీలకు ఎందుకు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయ కుడు ఎండి ఇమ్రాన్ ప్రశ్నించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ.. జమ్మికుంట పట్టణం లో బీఆర్ఎస్ పార్టీ గెలిచి ఎస్సీ (జనరల్) చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముస్లిం సోదరుడికి పదవి ఇచ్చామని చెప్పుకుం టున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాత్రం మైనార్టీ వర్గానికి ఆ అవకాశాన్ని ఎందుకు కల్పించలేదని నిలదీశారు. "మీ నాయకుడు కేటీఆర్ కు మైనార్టీలపై ప్రేమలేదని మీరు బహిరంగంగా ఒప్పుకుం టున్నట్లేనా?" అని ప్రశ్నించారు. హుజూరాబాద్ పట్టణ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పటికీ, సీనియర్ మైనార్టీ నాయకులు ఉన్నప్పటికీ వైస్ చైర్మన్ పదవి ఇవ్వలే దని ఆరోపించే హక్కు ఎమ్మెల్యేకు లేదన్నారు. గత ఐదేళ్ల మున్సిపల్ పాలనలో కనీసం కో-ఆప్షన్ సభ్యుడిని కూడా నియమించలేని పరిస్థితిలో ఉన్న వారు ఇప్పుడు మైనార్టీలపై కాపట ప్రేమ నటించడం ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుందనే ఆరోపణల్లో వాస్తవం లేదని ఇమ్రాన్ స్పష్టం చేశారు. మైనార్టీ సోదరులను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నదే కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. రాజకీయ అవసరాల కోసం కులమతాలను వాడుకుని, అవసరం ముగిసిన తర్వాత మాట మార్చే నాయకులను ప్రజలు బాగా గమనిస్తున్నారని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలకు భవిష్యత్తులో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఇమ్రాన్ పేర్కొన్నారు.

## వికలాంగుడికి ఆలయ ఫౌండేషన్ చేయూత

**పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి వీల్ చైర్ అందజేత**



**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం) :** వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన యువ న్యాయవాది వీరవేన కుమార్ అనే వ్యక్తికి అనారోగ్యం కారణాలవల్ల ఆయనకు రెండు కాళ్లు పక్షవాతానికి గురై ఇంటికి పరిమితం అయ్యాడు. చాలా బాధపడుతూ ఆర్థికంగా నష్టపోయి ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణ సాగర్ ను సంప్రదించగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ చొరవ తో కుమార్ కు ఆదివారం వీల్ చైర్ ను అందించినట్లు ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదే గుణ సాగర్ తెలిపారు . ఈ సందర్భంగా గుణసాగర్ మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటూ అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతోమందికి ఆలయ ఫౌండేషన్ చేయూతను అందించిందని ఒక మంచి సంకల్పంతో ఏర్పాటు చేసిన ఆలయ ఫౌండేషన్ ద్వారా వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నిస్వార్థంగా సేవ చేయడమే ఆలయ ఫౌండేషన్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత అందె కుమార్ జీడి వెంకటస్వామి మారముల్ల అంజి వీరవేన సమ్మయ్య రాజమోహన్ పల్లె బోయిన రాజ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి

**జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఎం.డి. తాజుద్దీన్**



**కరీంనగర్, ఫిబ్రవరి 22(నినాదం) :** మాజీ కేంద్ర విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం, బొమ్మకల్ బైపాస్ వద్ద ఉన్న ఆయన విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఎం.డి. తాజుద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై, నాయకులతో కలిసి ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బొమ్మకల్ బైపాస్ ఫ్లైఓవర్ సమీపంలోని విగ్రహం వద్ద నగర కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు అహ్మద్ అలీ ఆధ్వర్యంలో మరో కార్యక్రమం నిర్వహించగా, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహానేత అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. విశ్వవిద్యాలయ మంజూరు సంఘం, భారతీయ సాంకేతిక విద్యాసంస్థలు, అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ వంటి ప్రముఖ విద్యాసంస్థల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పవిత్ర నగరమైన మక్కాలో జన్మించిన ఆజాద్ స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన విషయాన్ని గుర్తుచేశారు. దేశానికి చేసిన విశిష్ట సేవలకు గాను ఆయనకు మరణానంతరం భారత రత్న పురస్కారం ప్రదానం చేసినట్లు తెలిపారు. అలాగే భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా రెండు సార్లు సేవలందించి పార్టీకి బలమైన దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. ఆయన ఆదర్శాలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఖమ్రొద్దీన్, అక్రమ్, నిహాల్ అహ్మద్, లయిక్, సలీమొద్దీన్, ఇక్రమ్, ఖాజా ఖాన్, ఆరీఫ్ ఖాన్, బషీర్, అబ్దుల్ భారీ, సలీం, అబ్దుల్ కరీం, అజ్మత్, జమీల్, శ్రీరాములు రమేష్, శివ ప్రసాద్, జి.డి. రమేష్, అజీమ తదితరులు పాల్గొన్నారు.

## రజకులపై దాడికి తీవ్ర చర్యలు కోరుతూ రాష్ట్రస్థాయి ర్యాలీలు, ధర్నాలు

**రెండుమాసాల పసిపాప హత్యతో సంబంధించి నిర్లక్ష్యాన్ని ప్రభుత్వంపై ఆగ్రహంగా రజక సంఘాలు ఆందోళన**

**రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్**

**కరీంనగర్, ఫిబ్రవరి 22(నినాదం) :** తెలంగాణ రజక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం కరీంనగర్లో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ మాట్లాడుతూ, 19న నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో మల్లన్న జాతరకు వెళ్తుండగా, రజకులను అడ్డగించి నచోట నలుగురు మహిళలతో పాటు రెండు నెలల పసిపాపను కూడా అగ్రవర్ణమైన రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి కాళ్లతో తొక్కి చంపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, క్రిమినల్ గతిభార్య విధానాన్ని అమలు చేయాలని, స్థానిక ఎస్ఐ నిర్లక్ష్యం చూపితే సస్పెండ్ చేయాలని సంభాషణలో జోరుగా వినియోగించారు. రజక సంఘాలు ఈ తరహా దాడులు అగ్రవర్ణ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ నెల 25న ధర్నాలు, రోకోలు నిర్వహిస్తామని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సాయుధ పోరాటం చేయడానికి సిద్ధమని సంపత్ తెలిపారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**చింతపల్లి, ఫిబ్రవరి 22 (నినాదం) :** మండల కేంద్రానికి చెందిన యాచారం ఆంజనేయులు గౌడ్ , అనిత ల కుమారులకు మండల కేంద్రంలోని కె ఎస్ వి. ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల రఘుమారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట స్థానిక మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ప్రస్తుత సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్, ఎలిమినేటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర వీధి అభివృద్ధికి హామీ

**రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తాం**

**కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న**



**కరీంనగర్, ఫిబ్రవరి 22(నినాదం) :** నగరంలోని 11వ డివిజన్‌కు ఇటీవల ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్నను గంగపుత్ర వీధి ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, మిఠాయిలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు సహకారంతో గంగపుత్ర వీధిని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రోడ్లు, కాలువల సదుపాయం లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. త్వరలోనే ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి రహదారులు మరియు మురుగునీటి కాలువల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గంగపుత్ర వీధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాంత అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించారు.

# నాసిరకంగా రోడ్డు నిర్మాణం

**తారు రోడ్డు వేసినా.. కంకరనే కనిపిస్తుంది..**

**నాణ్యత లేదంటూ స్థానికుల ఆందోళన**





**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 22(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం వేంకంపాడ్ నుండి తాళ్ల ఊకల్ వెళ్లే దారికు తారు రోడ్డు నిర్మించారు.రాత్రి వేసిన రోడ్డును ఉదయం స్థానికులు పరిశీలించి నాసిరకంగా రోడ్డు నిర్మాణం చేపట్టారంటూ ఆందోళనను వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో అక్కడి వ్యక్తులు ఆ తారు రోడ్డును చేతులతో పెకలించారు.దీంతో రోడ్డు నాణ్యత పై స్థానికులు నూరేళ్ల పెట్టారు.పొరలు పొరలుగా అది ఊడి వచ్చి ఇది చూసి స్థానికులు షాక్ అయ్యారు. తక్కువ తారుతో నాణ్యత లేకుండా రోడ్డు నిర్మించడంపై వారు మండిపడ్డారు. సంబంధిత కాంట్రాక్టర్ కు తెలియజేయగా తారు రోడ్డుని పరిశీలించినా కాంట్రాక్టర్ నాణ్యత లేని చోట మరో లేయర్ తారు వేయడం జరుగుతుందని,ఎవరు ఆందోళన పడవద్దు అన్నారు.తక్షణమే లేయర్ తక్కువ ఉన్న చోట తారు వేయడం జరుగుతుందని స్థానికులకు హామీ ఇచ్చారు.రైతులు ఇబ్బంది పడకూడదనే రోడ్డు నిర్మాణం చేపట్టామని,ఎవరికి ఏ ఇబ్బంది లేకుండా రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు.

**రోడ్డు నాణ్యతగా నిర్మించాలి..**

నిత్యం వ్యవసాయ పనులతో రద్దీగా ఉండే రోడ్డును నాసిరకంగా నిర్మించి,వ్యవసాయ రైతులకు ఇబ్బంది కలిగించొద్దన్నారు. వెంకంపాడు స్థానిక యువకులు నాసిరకం రోడ్డు నిర్మించారంటూ, సదరు కాంట్రాక్టర్ కు సమాచారాన్ని తెలియజేయగా రోడ్డును పరిశీలించి అవసరమైన చోట మరో లేయర్ ను వేయడం జరుగుతుందని,ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. దాంతో శాంతించిన వెంకంపాడు గ్రామస్తులు రోడ్డు నిర్మాణం ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేయాలన్నారు.

## డైమండ్ చెస్ అకాడమీ క్రీడాకారుడు రెళ్ళ లోకేష్ 'చెస్'లో వరల్డ్ రికార్డ్



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 (నినాదం):** ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ డిస్టిక్ వి 104 ఏ రీజియన్ 10 ఆధ్వర్యంలో డైమండ్ చెస్ అకాడమీ వారి రెళ్ళ లోకేష్ చెస్ క్రీడల్లో వరల్డ్ రికార్డ్ సృష్టించారు. హైదరాబాద్ నగరంలో దుండిగల్ ఆశ్రమంలో నిర్వహించిన చెస్ టోర్నమెంటులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా పిడుగురాళ్ల మండల కేంద్రానికి చెందిన రెళ్ళ కిరణ్ కుమార్ భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు 12 సంవత్సరాల లోకేష్ 60 బోర్డులను 24 నిమిషాలలోచదరంగంలో విజయం సాధించి వరల్డ్ రికార్డు సృష్టించాడు. ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా నారాయణ రావు, ఆత్మీయ అతిథులుగా కార్పొరేటర్ సుధాకర్, రామచంద్ర గౌడ్ లు హాజరైనారు. చదరంగం లో వరల్డ్ రికార్డు సృష్టించిన లోకేష్ ను వారి తల్లిదండ్రులను కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు అభినందించారు. లోకేష్కు డైమండ్ చెస్ అకాడమీ ఫౌండర్ మాశెట్టి దివ్యశ్రీ, కో ఫౌండర్ అంకిత కప్ విజేత కప్ అందజేయగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మా శెట్టి శ్రీనివాస్( డైమండ్) లోకేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించి గోల్డ్ మెడల్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో అఖిల శ్రీరామ్, కొత్తూరి వేణుగోపాల్, అనిత, బాలమణి, మాశెట్టి రమేష్ లక్ష్మి పార్వతి బొడ్డు జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు. విజయం సాధించిన లోకేష్ కు వాసవి క్లబ్ 10 ఆర్.సి. ఓరుగంటి శ్యాంసుందర్, డిస్టిక్ ఇన్చార్జి సామా శ్రీనివాస్, నకిరేకంటి సత్యనారాయణ, ఆర్ఎస్ గట్టు వెంకటేశ్వర్లు, ఆర్ఇసి సోమ వెంకటేశ్వర్లు, జోన్ చైర్ పర్సన్ పాంపాటి రామలింగయ్య, ఈగ సైదారావు, రీజియన్ పిఎస్ టి టీం అభినందనలు తెలిపారు.

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 (నినాదం):** సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు సోమవారం మిర్యాలగూడలో ఘనంగా జరగనున్నదని బంజారా సోదర సోదరీమణులు ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సేవలాల్ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజన బంజారాలు అత్యంత వైభవంగా జరుపుకునే సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జయంతి రోజున మిర్యాలగూడ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి సంత్ సేవాలాల్ భవనం ఎన్ఎస్పి క్యాంప్ వరకు గిరిజన సంప్రదాయ వేషధారణ డప్పు వాయిద్యాలతో ఆటపాటల ద్వారా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహాభోగ్ బండారో కార్యక్రమం నిర్వహిస్తున్నమని చెప్పారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే సంత సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు అధికారులు అనధికారులు, విద్యావంతులు మహిళలు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందించడంతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొర్రనాగునాయక్,రవితేజ నాయక్, సర్పంచులు సిద్దు నాయక్,శ్రీహరి, మండల విద్యాధికారి ధర్మానాయక్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ నాయక్,కృష్ణ కాంత్ నాయక్, కృష్ణా నాయక్ మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత క్యాంపునకు వనపర్తి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం):** రైయిచూర్ లో జరిగే జాతీయ సమైక్యత క్యాంపుకు వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కోఎడ్యుకేషన్) కు చెందిన ఎన్ఎస్ఎస్ (యూనిట్ 4) వాలంటీర్లు ఎంపికయ్యారు. ఈనెల 24 నుంచి మార్చి 2 వరకు రాయిచూర్ లో ఆది కవి శ్రీమహర్షి వాల్మీకి యూనివర్సిటీ వారు వారం రోజులపాటు నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత క్యాంపుకు బీకాం మూడో సంవత్సరం చదువుతున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లు బి.శివరాజ్, ఎం.మురారి లు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ 4 ప్రోగ్రాం అధికారి దామ్ సింగ్ మాట్లాడుతూ ఇద్దరు వాలంటీర్లు కళాశాలలో ప్రతి నిత్యం జరిగే ఆక్టివిటీలో చాలా చురుకుగా పాల్గొంటున్నారని చెప్పారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం, కళాశాలలో జరిగే వివిధ రకాల కాంపిటీషన్స్ లో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. వారం రోజుల పాటు నిర్వహించే ఈ జాతీయ సమైక్యత క్యాంపులో వివిధ సాంస్కృతిక, వినోద, విజ్ఞాన, క్రీడా కార్యక్రమాల్లో ఉత్సహంగా పాల్గొనడమే కాకుండా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలపై నాటక ప్రదర్శన కూడా ఇస్తారని చెప్పారు. జాతీయ క్యాంపుకు ఎంపిక కావడం పట్ల కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఉమా, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పురపాలక వైస్ చైర్మన్‌ను సన్మానించిన యాదవ సంఘం నాయకులు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 (నినాదం):** ఇటీవల నిర్వహించిన మిర్యాలగూడ పురపాలక సంఘ ఎన్నికలలో వైస్ చైర్మన్ గా ఎన్నికైన గుడిపాటి శిరీష నవీన్ కుమార్ం పతులను యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో యాదవ సంఘానికి ఎటువంటి సమస్య వచ్చిన వాటిని పరిష్కరించడానికి వారి సంఘ అభివృద్ధికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సర్నాల వెంకన్న యాదవ్ యాదవ ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య నూతన కౌన్సిలర్లు పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, గంగుల బిక్షం యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం బాధ్యులు డొంకల వెంకటేశ్వర్లు, చిర్రా మల్లయ్య, చల్ల రవికుమార్, నాగేందర్ నాగేంద్రమ్మ జంగా లక్ష్మణ్ యాదవ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్లు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 (నినాదం):** కౌన్సిలర్‌లు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి.ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని యాదవ సంఘ భవనం నాగార్జున నగర్ నందు పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన మిర్యాలగూడ పురపాలక సంఘం ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన యాదవ కౌన్సిలర్ లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు యాదవ సంఘం రాష్ట్ర నాయకులు సర్నాల వెంకన్న,బట్టు రమాదేవి వెంకట్, గుడిపాటి కోటయ్య యాదవ్ లు మాట్లాడుతూ నేడు విజయం సాధించిన యువ కౌన్సిలర్ లు యాదవ సంఘానికి, బహుజన సమాజానికి సేవ చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి ప్రజల మనసును చూరగొనాలని అప్పుడే సమాజానికి సేవ చేసిన వాళ్ళు అవుతారని అలాగే యాదవ సంఘం బలోపేతానికి, భవన నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. కౌన్సిలర్లు గంగుల బిక్షం యాదవ్, పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, పొదిల నిక్షిత్ యాదవ్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ వెంకట్ యాదవ్, రాయినిపాలెం సర్పంచ్ చిలుకల మురళి నల్లగొండ జిల్లా సాంస్కృతిక కార్య కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్, వార్త లక్ష్మణ్ జిల్లా ఉపాధ్యక్షులు మెండె సైదయ్య, యాదవ ఉద్యోగుల సంఘం బాధ్యులు డొంకల వెంకటేశ్వర్లు, గొట్టె నాగేంద్ర, చిర్ర మల్లయ్య, చల్లా రవికుమార్, కలికినబోయిన కోటయ్య కుర్ర లింగరాజు, నాగేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మైసమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన



**అల్వాల్, ఫిబ్రవరి 22 (నినాదం):** మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వెంకటాపురం ఆదర్శనగర్ జేవియర్ స్కూల్ వీధి లో శ్రీ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మూడు రోజులుగా కొనసాగుతున్న ఉత్సవాలు ఆదివారంతో ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సాలెం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహయాదవ్, యాదగిరిగౌడ్, సర్వేస్ రావ్, బాల్రాజ్ గౌడ్, బాల్ శివయ్య, శరత్ చంద్ర, బాలరాజ్ గౌడ్, సుధాకర్ గౌడ్, వినయ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి రథోత్సవ వేడుకలు



**చింతపల్లి, ఫిబ్రవరి 22 ( నినాదం):** మండలంలోని నెల్వల్ పల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం నిర్వహించిన రథోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలునాయక్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, గ్రామ సర్పంచ్ మల్లయ్య, రాష్ట్ర నాయకులు నల్ల రఘుమా రెడ్డి, జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, కొండూరు పవన్ కుమార్, ముచ్చర్ల యాదగిరి, జంగిటి నరసింహ, గున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నల్ల సుధాకర్ రెడ్డి కాసారం శ్రీనివాస్, మెండే వెంకటయ్య, గుర్రం జగన్, మాస భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా మల్లికార్జున స్వామి కళ్యాణ వేడుకలు





**స్వామివారి కల్యాణ వేడుకలకు హాజరైన పలువురు ప్రముఖులు**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ మెట్ కాని గూడా లో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఫిబ్రవరి 21 శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. జాతర ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ వేడుకలు ఆదివారం కన్నుల పండుగగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజాము 4 గంటలకు శ్రీ మల్లికార్జున స్వామి వారిని మేలుకొలుపుట,8 గంటలకు కొట్నం పెట్టుట, 11 గంటలకు శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం, 12 గంటలకు సదర్ కట్నం, మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ, మధ్యాహ్నం 2 గంటలకు అగ్నిగుండాలు తొక్కుట, 3 గంటలకు గొలుసు తెంపుట, సాయంత్రం5 గంటలకు భక్తులు తమ కుటుంబాలను చల్లగా చూడాలని స్వామివారిని మెప్పించుకొనుటకు మొక్కులు చెల్లించుకునేందుకు బోనాలతో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా స్వామివారిని దర్శించుకొనుటకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలిగకుండా ఆలయ కమిటీ ముందస్తుగా కావలసిన ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం శ్రీ మల్లికార్జున స్వామి వారి అన్న ప్రసాదాలను స్వీకరించుటకు వందలాదిగా భక్తులు తరలివచ్చి తీర్థ అన్న ప్రసాదాలు స్వీకరించి తరించిపోయారు. ఈ కార్యక్రమంలో పర్ష శ్రీనివాస్ యాదవ్ పిఏసిఎస్ డైరెక్టర్, పాండు యాదవ్, మల్లేష్ యాదవ్, బాలరాజు యాదవ్, ఆంజనేయులు యాదవ్, యాదగిరి యాదవ్, గోపాల్ యాదవ్, నాగేష్ యాదవ్, బాల మల్లేష్ యాదవ్, భాస్కర్ యాదవ్ లతోపాటు వందల అదిగా భక్తులు హాజరైనారు.

## చేతివృత్తుల వారికి అవగాహన కార్యక్రమం

**నిర్వాహకులు విశ్వ ప్రకాష్ ఆచారి**



**అమరచింత, ఫిబ్రవరి 22, (నినాదం):** హస్తకళల డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చేతి వృత్తిదారుల అవగాహన కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలోని ఊర్వసి హోటల్ బానికెట్ హాల్ నందు సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కేంద్ర ప్రభుత్వ హస్తకళల శాఖ ఆధ్వర్యంలో చేతివృత్తు దారుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహక సభ్యులు విశ్వ ప్రకాష్ ఆచారి తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చల మరియు ఇతర ముఖ్య అతిథులు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వృత్తిదారులు బంగారు, వెండి ,రాగితో ,ఆభరణాలు తయారు చేసే స్వర్ణకారులు, కార్వింగ్ పనులు చేసేవారు వెదురు పరిముట్లు తయారు చేసే మేదరులు, మట్టి కుండలు, పూజలు తయారు చేసే కుమ్మరులు ,ఎంబ్రాయిడరీ వర్క్ చేసే మహిళలు ,పెయింటింగ్ మరియు డిజైనింగ్ వర్క్ చేసే మహిళలు పాల్గొనవచ్చు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా చేతివృత్తుల గుర్తింపు కార్డులు అందజేయడం గురించి తెలియ జేయడం జరుగుతుందని, అదేవిధంగా కార్డుల ప్రయోజనాలపై అవగాహన ,కొత్త కార్డుల స్వీకరణ, అవసరమైన పత్రాలు అనగా ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, రెండు పాస్ ఫొటోస్ సైజ్ కుటుంబ సభ్యుల సెల్ ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని, కుటుంబ సభ్యుల వివరాలు తీసుకొని రావాలని ఆయన తెలిపారు. చేతి వృత్తిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం):** గోపాల్‌పేట మండల కేంద్రంలోని పద్మావతి గార్డెన్ లో ఆదివారం ఏదుల మండలం అనంతపురం గ్రామానికి చెందిన అశోక్ వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబ్బాస్ దర్గా



**చింతపల్లి, ఫిబ్రవరి 22 (నినాదం) :** మండలంలోని పీకే మల్లెపల్లి లో ఉన్న సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గాను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే, గుంటకండ్ల జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆదివారం సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హజ్రత్ అబ్బాస్ దర్గా మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. అనంతరం దర్గా కమిటీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ భిల్యా నాయక్, వడ్త్య రమేష్ నాయక్ , నేనావత్ కిషన్ నాయక్, దర్గా ముత్తావలి సయ్యద్ చాంద్ పాషా, కమిటీ చైర్మన్ రాజా రమేష్, సయ్యద్ పాషా, కుంభం శ్రీశైలం గౌడ్, జిట్ట జగదీష్ పాల్గొన్నారు.

## దర్గాను సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి, ఫిబ్రవరి 22 ( నినాదం):** మండలంలోని పి కె. మల్లేపల్లి గ్రామంలో ఉన్న హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన దర్గా పక్కనే ఉన్న గుట్టపై కొలువుదీరిన శ్రీ మక్కా మహేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల రఘుమారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, నాయకులు ముచ్చర్ల యాదగిరి, జంగిటి నరసింహ, కొండూరు పవన్ కుమార్, మాస భాస్కర్, కాయితి జితేందర్ రెడ్డి,కాసారం శ్రీనివాస్, ఎలిమినేటి నరసింహ, దాసరి రాజు ,సర్పంచులు యాచారం యాదయ్య గౌడ్, ముద్దశీ మల్లేష్ , మెండే వెంకటయ్య, దర్గా ముత్యాల ఎండి చాంద్ పాషా, దర్గా కమిటీ చైర్మన్ రమేష్ రాజా, కమిటీ సభ్యులు సయ్యద్ బాషా, షరీఫ్ ,అష్రఫ్, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి వృత్తిని కాపాడతా..

**ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 22(నినాదం):** కనుమరుగు కాకుండా కుమ్మరి వృత్తిని కాపాడుతానని, నైపుణ్య కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ జమ్మిశెట్టి వేణుగోపాల్, కమిటీ సభ్యులు కమిశెట్టి శ్రీనివాస్, కామిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే భవనంలో సమావేశం నిర్వహించారు. నేరేడుచర్ల మునిసిపల్ కౌన్సిలర్ గా గెలుపొందిన జనసేన పార్టీ అభ్యర్థి కుమ్మర ఆరూరి విజయలక్ష్మి నాగేశ్వరరావు దంపతులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సన్మానించారు. కుమ్మరి సంఘం ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి స్థానిక నాయకులు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషికి నాగరికత నేర్పిన కుమ్మరి వృత్తి అని ఆ వృత్తి కనుమరుగై పోవడం చాలా బాధాకర విషయమని వృత్తిని కాపాడటానికి నియోజకవర్గంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. త్వరలోనే మిర్యాలగూడ సబ్ కలెక్టర్ తో మాట్లాడి కుమ్మరి కులస్తుల ప్రధాన డిమాండ్ కుండల తయారీ నైపుణ్య కేంద్రం స్థలం ఇచ్చి యువతకి ప్రోత్సాహం అందిస్తానని విషయం సబ్ కలెక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.. మిర్యాలగూడ నియోజకవర్గంలో కుమ్మరి కులంలో ఎవరైనా ఇల్లు లేని వాళ్ళు ఉంటే ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని లేనివారి సమాచారం కుల సంఘ నాయకులు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండలు వెంకటేశ్వర్లు, జిల్లా సంఘ నాయకులు గంగాధరి వెంకటేశ్వర్లు, నిమ్మనగోటి శ్యాంప్రసాద్, నల్గొండ కామిశెట్టి శ్రీనివాస్, మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు కామిశెట్టి రామకృష్ణ, నీలకంఠం భాస్కర్, నాదెండ్ల అయ్యన్న , దమ్మలపాటి పుల్లారావు , నార్ల కంటి నరసింహ, కుందనపల్లి బాలకృష్ణ, నాంపల్లి సైదులు, కంచర్ల సైదయ్య, ధూపాటి హరికృష్ణ , వడ్లపల్లి లాలయ్య పాల్గొన్నారు.

## పుట్టు చీర వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం):** పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామానికి చెందిన గోవిందు నాయుడు ఆహ్వానం మేరకు వారి కూతుళ్ళ పుట్టుచీర కార్యక్రమానికి ఆదివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వాదించారు.అనంతరం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాతపల్లి నాయకులతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భారతి శంకర్నాయుడు, జగన్నాధం నాయుడు, సాయినాథ్, గోవిందు నాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, మధు, అంజి, వెంకటేష్, గిరి, పరుశురాం, చెన్నయ్య, వేణు మూర్తి, వెంకటయ్య, కర్ణాకర్, రామాంజి, నరేష్ తదితరులు పాల్గొన్నారు



పెద్ద పెద్ద నేతలతో సంబంధాలు ఉన్నప్పటికీ పదవుల కోసం ఆశపడని నాయకుడాయన.. స్కూలు పిల్లోడి దగ్గర నుండి యూనివర్సిటీ యువకుడి దాకా పరిచయాలు ఉన్న అన్న ఆయన... సారా పోరాటంలో చావంచుల దాకా వెళ్లి రెండు కాళ్లకు మేజర్ గాయాలైనా తగ్గని యుద్ధ వీరుడాయన.. ఆయనే పాతిపెల్లి ఎల్లయ్య. నాలుగు దశాబ్దాల విప్లవ వీరుడు. రామగుండంలో పలు కాలనీలకు మార్గదర్శకుడు. అలాంటి వ్యక్తికి సముచిత స్థానం లభించింది. కార్పొరేటర్ గా ఉన్న ఆయన మొన్నటి రామగుండం ఎన్నికల్లో మళ్లీ గెలిచి డిప్యూటీ మేయరయ్యాడు. అనునిత్యం నినాదం తనకు అండదండగా ఉన్నదంటూ ప్రశంసించాడు. బలహీనవర్గాలనేతగా ఆయనకు అన్ని వర్గాల నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

(పూసాల రవికుమార్, నినాదం–గోదావరిఖని)

# మక్కాన్ సింగ్ అండ.. ఎల్లన్నకు దండ

## కాలేరు పోరాటాల అన్నకు గౌరవం
## రామగుండం డిప్యూటీ మేయర్‌గా పాతిపెల్లి
## ఫలించిన నినాదం కథనం..


సారా ఉద్యమంలో
సావంచులదాకా వెళ్లొచ్చిన..
బాయిపని వదిలి బతుకు పోరాటాల వైపు..
నినాదం



ప్రజా పోరాట యోధుడు పాతపెల్లి ఎల్లయ్యకు సముచిత స్థానం దక్కాలని నినాదం పత్రిక గతంలోనే ప్రత్యేక కథనం ప్రచురించింది. దానికి అనుగుణంగానే ఇంతకాలానికి ఆయన్ను డిప్యూటీ మేయర్ పదవి వరించింది. ఈ ఘట్టానికి కాంగ్రెస్



పార్టీ వేదిక కాగా,స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాటతప్పనీ నేతగా నిలిచారు.కాగా సదరు కథనంలో ఆయన నాలుగు దశాబ్దాల ప్రజాసేవ, త్యాగం, నిబద్ధతలను ప్రస్తావిస్తూ, ప్రజా ప్రతినిధి వ్యవస్థలో ఆయనకు తగిన గౌరవ స్థానం ఇవ్వాల్సిన ఆవశ్యకతను నినాదం గుర్తుచేసింది. ఈ మేరకే తాజాగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో డిప్యూటీ మేయర్‌గా ఆయనకు గౌరవం దక్కింది. హర్షనీయమైన ఈ అంశం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రజా సమస్యలపై రాజీ పడని నాయకుడికి సరైన గుర్తింపు లభించిందని స్థానికులు పేర్కొంటున్నారు. పోరాట పునాది నుంచి వచ్చిన నాయకుడికి ఉన్నత పదవి దక్కడం ప్రజాస్వామ్యానికి మంచి సంకేతమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల విశ్వాసం, పత్రికా మద్దతు కలిసివస్తే మార్పు సాధ్యమని ఈ పరిణామం చాటిచెప్పింది.

# సేపక్ తక్రా విజేతలకు బహుమతుల ప్రదానం




**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం) :** రెండవ ఎడిషన్ సీఎం కప్ 2025– 26 సేపక్ తక్రా రాష్ట్రస్థాయి విజేతగా హైదరాబాద్ (మెన్) నిజామాబాద్ (ఉమెన్) జట్లు నిలిచాయి. గత మూడు రోజులుగా వనపర్తి జిల్లాలో జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి టి.సుధీర్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్న సీఎం కప్ సెకండ్ ఎడిషన్ 2025–26 క్రీడా పోటీల్లో భాగంగా వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న సెపక్ తక్రా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పురుషుల విభాగంలో హైదరాబాద్ ప్రథమ, కొమరం భీమ్ ఆసిఫాబాద్ ద్వితీయ, మేడ్చల్ మల్కాజ్గిరి జట్లు తృతీయ స్థానంలో నిలిచాయి. మహిళల విభాగంలో నిజామాబాద్ ప్రథమ, కామారెడ్డి ద్వితీయ, హైదరాబాద్ తృతీయ స్థానాలలో విజేతలుగా నిలిచారు. విజేతలకు ఆదివారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ లు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి సురేందర్ రెడ్డి, జిల్లా క్రీడా శాఖ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అలంకారప్రాయంగా సిగ్నల్స్ వ్యవస్థ

## నిత్యకృత్యంగా మారిన సమస్య
## ఇష్టానుసారంగా వాహనాల రాకపోకలు



**మంచిర్యాల, ఫిబ్రవరి 22 (నినాదం) :** ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సిగ్నళ్లు కీలకంగా పనిచేస్తాయి. వాహనదారులు ఇష్టారాజ్యంగా వెళ్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేస్తుంది. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని సీసీసీ కార్నర్ వద్ద ట్రాఫిక్ సిగ్నళ్లు గత కొన్ని ఏళ్లుగా పనిచేయడం లేదు. జాతీయ రహదారి–63 నస్పూర్ మీదుగా వెళ్లడం ఇతర జిల్లాలకు రాష్ట్రాలకు వెళ్లేందుకు కేంద్రంగా ఉండటంతో పెద్ద ఎత్తున రాకపోకలు సాగుతాయి. ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. పలుమార్లు మరమ్మతులు చేయించిన కొద్ది రోజుల మాత్రమే పనిచేసి తర్వాత అలంకార ప్రాయంగా మారుతున్నాయి. మరోవైపు పోలీసులు సైతం ట్రాఫిక్ నియంత్రణ చేయకపోవడంతో వాహనదారులు ఇష్టారీతిన వెళ్తున్నారు. రాకపోకలు సాగించే వాహనాలకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. నస్పూర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ గా మారి ఏడాది గడిచిన ట్రాఫిక్ సిగ్నల్ పై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా మంచిర్యాల కార్పొరేషన్ నూతన పాలకవర్గం ఏర్పడడంతో ట్రాఫిక్ సిగ్నల్ మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

**నిత్యం రద్దీ..**

నస్పూర్ పట్టణంలోని ప్రజలు సీసీసీ కార్నర్ వద్ద గల సిగ్నళ్ల నుంచి వాహనాల రాకపోకలు సాగిస్తున్నారు. సింగరేణి కార్మికులు విధులకు నిత్యం ప్రయాణించడంతో పాటు ప్రజలు ఈ మార్గం ద్వారానే దూర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. వీటితో పాటు ఆటోలు, లారీలు, బస్సులు, వాహనాల వంటివి పెద్ద ఎత్తున రాకపోకలు సాగుతున్నాయి. కూడళ్ల వద్దకు రాగానే వాహనదారులు నిత్యం ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రయాణికులు. ఇక్కట్లు పడుతున్నారు. సీసీసీ కార్నర్ వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో సమస్య మరింత ఎక్కువగా ఉంటోంది. రద్దీ సమయంలో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన పోలీసు శాఖ, కార్పొరేషన్ అధికారులు స్పందించి

**చర్యలు తీసుకుంటాం ...**
**– ప్రశాంత్, నస్పూర్ ఎస్సై**



సీసీసీ కార్నర్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ గత కొంతకాలంగా పనిచేయడం లేదని నస్పూర్ ఎస్సై ప్రశాంత్ పేర్కొన్నారు. దీనిపై మంచిర్యాల కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి సిగ్నల్స్ మరమ్మతులు చేయిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే ట్రాఫిక్ సిగ్నల్స్ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం

**రోడ్డుపైకి వెళ్లాలంటే భయంగా ఉంది**
**– వంశీకృష్ణ, ఆర్కే 7 గని కార్మికుడు**



సీసీసీ కార్నర్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయక పోవడంతో జాతీయ రహదారిపై వాహనం నడపాలంటే భయంగా ఉంది. నిత్యం విధులకు ఈ మార్గం గుండానే వెళ్తుంటాం. ఏ వైపు నుండి ఏ వాహనం వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. వెంటనే అధికారులు స్పందించి ట్రాఫిక్ సిగ్నల్ లు మరమ్మతులు చేయాలి.

# నూతన డిఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన దోసపాటి



**అశ్వాపురం, ఫిబ్రవరి22 (నినాదం):** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఇల్లందులో ఇటీవల డీఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన వెంకన్న బాబును శనివారం ఆయన కార్యాలయంలో దోసపాటి రంగా రావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వర రావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డీఎస్పీకి పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. కొత్త బాధ్యతల్లో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# డిల్లీలో డయాబెటిస్‌పై చర్చ



## అవార్డు అందుకున్న తెలంగాణ డాక్టర్ రాజీవ్ బండారు

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 22 (నినాదం) :** డిల్లీలో డయాబెటిస్ వెల్నెస్ సోసైటీ సభ్యుల నుంచి ఆవార్డును అందుకుంటున్న డాక్టర్ రాజీవ్ బండారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన డయాబెటిస్ వెల్నెస్ సదస్సులో దేశం నలుమూల నుంచి హాజరైన ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు. ఈ సదస్సులో డయాబెటిష్ బేటిస్పై చర్చలు నిర్వహించారు.ఈ సదస్సుకు రాజేంద్రనగర్ హైదరూడకు చెందిన డాక్టర్ రాజీవ్ బండారు కూడ హాజరైయ్యారు. అక్కడ జరిగిన సరస్సులో ఆయన డయాబెటిస్పై ఇచ్చిన ప్రజేంటేషన్ అందరికి సంతృప్తి పరిచింది. ఇందుకు వారు ప్రసన్నులై అవార్డును అందజేశారు. దీంతో రాజీవ్ స్వగ్రామంలో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

NINADAM CINEMA

## చిరంజీవి డెడికేషన్ వల్లే ఆ మూవీని అంత త్వరగా పూర్తి చేశాం



చాలా సంవత్సరాల పాటు తమిళ సినీ పరిశ్రమలో స్టార్ డైరెక్టర్లలో ఒకరిగా కెరీర్ను కొనసాగించిన వారిలో కె.ఎస్. రవికుమార్ ఒకరు. ఈయన కోలీవుడ్ ఇండస్ట్రీలో ఫుల్ జోష్‌లో కెరీర్ను సాగిస్తున్న సమయంలోనే తెలుగులో కూడా కొన్ని సినిమాలు చేశాడు. ఈయన టాలీవుడ్లో చేసిన చిత్రాల్లో కొన్ని మంచి విజయాలు సాధించడంతో ఈ దర్శకుడికి తెలుగు సినిమా పరిశ్రమలో కూడా మంచి గుర్తింపు ఏర్పడింది. ఈ డైరెక్టర్ కొన్ని సంవత్సరాల క్రితం చిరంజీవి హీరోగా రూపొందిన 'స్నేహం కోసం' అనే చిత్రానికి దర్శకత్వం వహించాడు. ఈ మూవీ మంచి విజయం సాధించింది. తాజాగా కె.ఎస్. రవికుమార్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అందులో 'స్నేహం కోసం' మూవీకి సంబంధించిన కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను చెప్పుకొచ్చాడు. తాజాగా ఈ దర్శకుడు మాట్లాడుతూ... 'స్నేహం కోసం' మూవీ కథను చిరంజీవి గారికి చెప్పినప్పుడు అది ఆయనకు నచ్చింది. వెంటనే సినిమా చేయడానికి రెడీ అయ్యారు. సినిమా పట్ల ఆయనకు ఎంతో బాధ్యత ఉంటుంది. అలాగే ఆయన ఎంతో అంకితభావంతో వ్యవహరిస్తూ ఉంటారు. మేము 'స్నేహం కోసం' సినిమాను కేవలం 43 రోజుల్లో పూర్తి చేశాం. అంత స్పీడుగా ఆ సినిమాను పూర్తి చేయడానికి ప్రధాన కారణం చిరంజీవి. ఆయన ఎంతో శ్రద్ధతో ఈ సినిమా గురించి పనిచేశాడు. అందుకే ఆ మూవీని మేము చాలా త్వరగా పూర్తి చేయగలిగాము అని కె.ఎస్. రవికుమార్ తాజాగా చెప్పుకొచ్చాడు. ఈ చిత్రంలో చిరంజీవికి జోడిగా మీనా నటించింది. ఎస్.ఎ. రాజ్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని శ్రీ సూర్యా మూవీస్ పతాకంపై ఎ.ఎం. రత్నం నిర్మించారు. 1999లో విడుదల అయిన ఈ చిత్రంలో చిరంజీవి డ్యూయల్ రోల్ చేసి రెండు పాత్రల్లోనూ తనదైన నటనతో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాడు.



## పది సినిమాలు చేస్తే ఒకే ఒక్కటి హిట్.. పాపం బ్యాడ్ లక్

సినిమా ఇండస్ట్రీలో హీరోలతో పోలిస్తే హీరోయిన్ల కెరీర్ చాలా తక్కువగా ఉంటుంది. ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత హీరోయిన్లకు మంచి విజయాలు దక్కుతూ వెళితే చాలా సంవత్సరాల పాటు వారు మంచి దశలో కొనసాగుతారు. అదే వరుస పెట్టి అపజయాలను అందుకున్నట్లయితే చాలా తక్కువ టైంలోనే బ్యూటీలు కనుమరుగవుతారు. కానీ కొంతమందికి మాత్రం వరుస పెట్టి ఫ్లాప్స్ వచ్చిన క్రేజీ సినిమాలలో అవకాశాలను దక్కించుకుంటూ ముందుకు సాగుతుంటారు, అలాంటి వారిలో అను ఇమ్మాన్యుయేల్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ ఇప్పటివరకు తెలుగులో చాలా సినిమాల్లో నటించింది. కానీ ఈమెకు ఒకే ఒక్క సినిమాతో మంచి విజయం దక్కింది. అయినా కూడా ఈ హీరోయిన్కి వరుస పెట్టి అవకాశాలు దక్కుతూనే ఉన్నాయి. అను ఇమ్మాన్యుయేల్ 2016లో విడుదల అయిన మజ్ను అనే మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ను, గుర్తింపును దక్కించుకుంది. ఆ తర్వాత ఈమె కిట్టు ఉన్నాడు జాగ్రత్త.

## ముగ్గురు నిర్మాతలు.. ఒక హీరో..
# బోయపాటికి అసలైన పరీక్ష



ఇండస్ట్రీలో ఎంత క్రేజ్ ఉన్న దర్శకుడైన సరే వరుసగా ఓ రెండు ఫ్లాప్స్ అందుకున్నట్లయితే కెరియర్ ఒక్కసారిగా పడిపోతుంది. ఆ తర్వాత ఆయనతో సినిమాలు చేయడానికి నిర్మాతలు కూడా పెద్దగా ముందుకు రారు. కానీ టాలీవుడ్ ఇండస్ట్రీలో ఓ క్రేజ్ ఉన్న దర్శకుడు వరుసగా రెండు సినిమాలతో అపజయాలను సొంతం చేసుకున్నాడు. దాంతో ఆయనతో సినిమా చేయడానికి ఎవరూ ముందుకు రారు అని చాలామంది భావించారు. కానీ ఆ దర్శకుడి చుట్టూ ఏకంగా ముగ్గురు నిర్మాతలు, ఒక హీరో సినిమాలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల నుండి సమాచారం అందుతుంది. ఇంతకు ఆ దర్శకుడు ఎవరు అనుకుంటున్నారా..? ఆయన మరెవరో కాదు టాలీవుడ్ మాస్ దర్శకులలో ఒకరైన బోయపాటి శ్రీను. ఈయన ఇప్పటివరకు ఎన్నో సినిమాలకు దర్శకత్వం వహించి అందులో చాలా మూవీలతో మంచి సక్సెస్లను అందుకున్నాడు. బోయపాటికి ఆఖరిగా అఖండతో విజయం దక్కింది. ఈ చిత్రం తర్వాత ఈయన 'రామ్'తో స్కంద చిత్రాన్ని రూపొందించాడు. ఈ మూవీ ఫ్లాప్ అయ్యింది. ఆ తర్వాత ఆఖండ మూవీకి కొనసాగింపుగా 'అఖండ 2'ను తెరకెక్కించాడు. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. వరుసగా రెండు సినిమాలు ఫ్లాప్ అయినా కూడా బోయపాటితో సినిమా చేయడానికి ముగ్గురు నిర్మాతలు పెద్ద ఎత్తున పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఇక జూనియర్ హీరో కిరీటి రెడ్డి కూడా బోయపాటి దర్శకత్వంలో సినిమా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి బోయపాటి నెక్స్ట్ ఎలాంటి ప్రణాళికతో ముందుకు వెళతాడు అనేది చాలామందిలో ఆసక్తిగా మారింది.



## తెలుగు ఇండస్ట్రీపై అప్పుడు పొగడ్తలు ఇప్పుడు తిట్లు

### తాప్సీలో మస్తు షేడ్స్ ఉన్నాయ్‌గా

అన్నంపెట్టిన చేతికే సన్నం పెట్టడం అనే సామెత వినే ఉంటారు. ఈ సామెత కొంతమంది హీరోయిన్లకు వందశాతం సరిపోతుంది. ముఖ్యంగా తెలుగులో సినిమాలు చేసి తరవాత బాలీవుడ్‌లో అవకాశాలు వచ్చిన హీరోయిన్లు అయితే చాలా వరకు ఈ సామెతకు సరిపోయేలా ప్రవర్తిస్తారు. హీరోయిన్ తాప్సీ పన్ను కూడా ఆ కోవకు చెందిన హీరోయినే. తాప్సి మొట్టమొదటి సినిమా ఝుమ్మంది నాదం. ఈ సినిమాకు ఒకప్పటి స్టార్ డైరెక్టర్ రాఘవేంద్రరావు దర్శకత్వం వహించారు. చిత్రంలో మనోజ్ కు జంటగా తాప్సి నటించి మెప్పించింది. తన క్యూట్ అందంతో అభిమానులకు దగ్గరైంది. ఈ సినిమాతోనే తాప్సికి తెలుగులో అభిమానులు అయ్యారు. ఇక ఇప్పుడు తాప్సీ ఏకంగా బాలీవుడ్ సినిమా ఆఫర్లను సైతం అందుకుంటుంది. అయితే లైఫ్ ఇచ్చిన తెలుగు ఇండస్ట్రీపైనే తాప్సి ఇప్పుడు తక్కువ చేసి మాట్లాడటం ఆశ్చర్యకరం. అంతే కాకుండా తనతో సినిమా చేసిన దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావును అవమానపర్చినట్టు మాట్లాడింది. ఓ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా తాప్సి మాట్లాడుతూ.. తనను పరిచయం చేసిన దర్శకుడు ఏం పట్టుకున్నా బంగారమే అనే ఒక నమ్మకం ఉంది. ఆయనే శ్రీదేవి, జయసుధ లాంటి హీరోయిన్లను ఇండస్ట్రీకి పరిచయం చేశాడు. తనతో 105వ సినిమా చేశారని చెప్పింది. ఆయనకు మహిళల అవయవాలు చూపించడం బాగా తెలుసని చెప్పింది. అమ్మాయిల నడుము చూపిస్తూ దానిపై పువ్వులు, పండ్లతో కొట్టించేవాడని చెప్పింది. ఇప్పుడు తన వంతు వచ్చిందని అనుకున్నానని శ్రీదేవి లాంటి హీరోయిన్ల వీడియోలు చూసి తనపై ఎలాంటి పండ్లు వేస్తారో అని అనుకున్నానని తెలిపింది. ఇక తన సమయం వచ్చినప్పుడు సిద్ధంగా లేనని, తన నడుంపై కొబ్బరిచక్కతో కొట్టారని చెప్పింది. అందులో ఏం రొమాంటిక్ గా ఉందో తనకు అర్థం కాలేదని వ్యాఖ్యానించింది. తాప్సి చెబుతుంటే పక్కన కూర్చున్నవాళ్లంతా పగలబడి నవ్వేశారు. అయితే ఇప్పుడు ఇలా మాట్లాడిన తాప్సి ఝుమ్మందినాదం సినిమా రిలీజ్ సమయంలో మరోలా మాట్లాడింది. రాఘవేంద్రరావు సినిమాలో గుమ్మడికాయలు, ఆపిల్స్, గ్రేప్స్ ఉంటాయని ఇంకా చాలా ఉంటాయని చెప్పింది. తనపై ఏ పండు వేశారో తెలియాలంటే సినిమాలోనే చూడాలని వ్యాఖ్యానించింది. అది కూడా చాలా సంతోషంగా చెప్పింది. ఇక ఇప్పుడు తాప్సి లైఫ్ ఇచ్చిన ఇండస్ట్రీ, దర్శకుడినే కించపర్చేలా మాట్లాడటంతో నెటిజన్లు ఫైర్ అవుతున్నారు.




## ఆ తేదీన రీ రిలీజ్ కానున్న మున్నా

రెబల్ స్టార్ ప్రభాస్ 2007లో మున్నా అనే చిత్రంతో ప్రేక్షకులను పలకరించాడు. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ మూవీ ప్రేక్షకులను పర్వాలేదు అనే స్థాయిలో మాత్రమే ఆకట్టుకుంది. దాంతో ఈ సినిమా ఆ సమయంలో బాక్స్ ఆఫీస్ దగ్గర యావరేజ్గా నిలిచింది. ఈ మధ్యకాలంలో టాలీవుడ్ ఇండస్ట్రీకి సంబంధించిన అనేక సినిమాలను రీ రిలీజ్ చేస్తున్న విషయం మనకు తెలిసిందే. అందులో భాగంగా 'మున్నా'ను కూడా రీ రిలీజ్ చేయబోతున్నారు. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడింది.ఈ చిత్రాన్ని మార్చి 6వ తేదీన మళ్లీ విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. మరి ఈ సినిమా రీ రిలీజ్లో భాగంగా ఎలాంటి ప్రభావాన్ని బాక్సాఫీస్ దగ్గర చూపిస్తుందో చూడాలి. ఈ చిత్రంలో ప్రభాస్ కి జోడీగా గోవా బ్యూటీ ఇలియానా నటించగా, వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించాడు. ప్రకాష్ రాజ్, కోటా శ్రీనివాసరావు, రాహుల్ దేవ్ ముఖ్య పాత్రలలో నటించిన ఈ సినిమాకు హారిస్ జయరాజ్ సంగీతం అందించాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మించాడు. ఈ సినిమా పెద్ద విజయాన్ని సాధించకపోయినా ఇందులోని ప్రభాస్ నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ఇలియానా తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. దర్శకుడిగా వంశీ పైడిపల్లికి ఇది మొదటి సినిమా. కమర్షియల్గా ఈ సినిమా ఆయనకు ఆనందాన్ని ఇవ్వకపోయినా దర్శకుడిగా మంచి గుర్తింపును తీసుకువచ్చింది. ఈ చిత్రానికి హారిస్ జయరాజ్ అందించిన సంగీతం కూడా ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787